http://www.agnidharanews.com

# అగ్నిధార

గురువారం 14 ఆగస్టు 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# రెండేళ్లైనా ఇంకా ఎప్పుడు?

- నామినేటెడ్ పదవుల కోసం ఆరాటం
- నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న నేతలు ముమ్మర ప్రయత్నాలు
- చాలామంది నేతల్లో వారికిచ్చిన హామీని నెరవే ర్చుతారనే నమ్మకంతో ఉన్నారు
- రాష్ట్ర స్థా యి కార్పొరేషన్ చైర్మన్ల కోసం కీలకమైన కార్పొరేషన్లలో డైరెక్టర్ పదవులతోపాటు, కీలకమైన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవుల కో సం ఆశావహులు



హైదరాబాద్

నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయిన నేపథ్యంలో నామినేటెడ్ పదవులను పూర్తిస్థాయిలో భర్తీ చేస్తారనే ఆశాభావం నాయకుల్లో ఉంది. అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల సమ యాల్లో టిక్కెట్లకు పోటీపడి నాడు అధిష్టానం హామీ మేరకు ఉపసంహరించుకున్న నేతల్లో కొందరికి పదవులు దక్కాయి. చాలామంది నేతల్లో వారికిచ్చిన హామీని నెరవే ర్చుతారనే నమ్మకంతో ఉన్నారు. రాష్ట్ర స్థా యి కార్పొరేషన్ చైర్మన్ల కోసం కీలకమైన కార్పొరేషన్లలో డైరెక్టర్ పదవులతోపాటు, కీలకమైన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవుల కో సం ఆశావహులు ప్రయత్నాలు ప్రారంభించారు. దీంతో ఎవరికి పదవీయోగం కలుగు తుందనేది ఆసక్తిగా మారింది.సీఎం రేవంత్ రెడ్డి త్వరలో భర్తీ ఉంటుందని ప్రకటించిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు చెందిన మం త్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చుట్టూ ఆ శావహులు ప్రదక్షిణలు చేస్తున్నారు. రా ష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లో క్సభ ఎన్నికలకు ముందు తొలిదశలో రాష్ట్రస్థాయి కార్పొరేషన్లకు పాలకమండళ్లను ని యమించింది.ఉమ్మడి జిల్లా నుంచి మ హిళా కమిషన్ చైర్మన్ గా నేరెళ్ల శారద, ప్ర భుత్వ సలహాదారుగా అర్కాల వేణుగోపాల్, వక్ఫ్బర్డు చైర్మన్ గా అహ్మద్ పాషా, సుడా చైర్మన్ గా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితోపాటు కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి గ్రంథాల య సంస్థ చైర్మన్లను నియమించారు. మొ త్తం ఏడుగురికి పదవులు దక్కాయి.జిల్లాలోని అందరు నాయకులతో సమన్వయం చేసుకునే - మిగతా3లో



## ట్రంప్ టారిఫ్‌ల వేళ.. మాస్కోకు విదేశాంగ మంత్రి జైశంకర్

- ఈ నెల 20-21 తేదీలలో మాస్కోలో పర్యటించనున్న విదేశాంగ మంత్రి
- ఇరుదేశాల మధ్య సంబంధాలపై ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో చర్చలు
- రష్యాతో స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్ అడుగులు


# అప్రమత్తంగా ఉండాలి

- రానున్న మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి.. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు పడుతుండటంతో ప్రభుత్వం అలర్ట్
- హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు
- ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్
- అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి కీలక సూచనలు
- ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మార్గనిర్దేశం
- ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలి



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతుండటంతో ప్రభుత్వం అలర్ట్ అయింది. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్లౌడ్ బరెస్ట్ సందర్భంలో అనుసరించాల్సిన కార్యచరణ, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. - మిగతా3లో



## గతంతో పోలిస్తే 'ఓటర్-ఫ్రెండ్లీ'నే కదా!

- ఎస్ఐఆర్‌పై సుప్రీం కోర్టు
- ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ
- ఎస్ఐఆర్‌లో మాత్రం 11 డాక్యుమెంట్లను అనుమతించడం చూస్తుంటే ఓటరు అనుకూలంగానే కనిపిస్తోంది
- ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక డాక్యుమెంట్లను వాస్తవానికి పరిగణనలోకి తీసుకుంటున్నారు"



## నా ప్రాణానికి ప్రమాదం

- మహాత్మా గాంధీ హత్యను ప్రస్తావిస్తూ పుణే కోర్టులో రాహుల్ గాంధీ పిటిషన్..!
- 'ఓట్ల చోరీ' అంశాన్ని బహిర్గతం చేసిన తర్వాత భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి
- మహాత్మాగాంధీ హత్య కుట్ర ఫలితంగా జరిగిందని పిటిషన్
- రాహుల్ గాంధీ విచారణకు హాజరయ్యే సమయంలో భద్రత కల్పించాలి



## కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు తెలుసుకున్నారు

- ఆరు గ్యారెంటీల అమలుపై భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాలు
- ఆరు గ్యారంటీల అమలుపైన కాంగ్రెస్ మోసాన్ని, ప్రాపగండాను చూసి కాంగ్రెస్ నేతలను గ్రామాల నుంచి తన్ని తరుముతున్నారు
- 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఒక్క గ్యారెంటీని సరిగ్గా అమలు చేయలేదు

హైదరాబాద్

దాదాపు అన్ని గ్యారంటీలు అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దమ్ముంటే ఇదే మాట తెలంగాణలోని ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ప్రజలకు చెప్పాలని సవాలు విసిరారు. ఆరు గ్యారంటీల అమలుపైన కాంగ్రెస్ మోసాన్ని, ప్రాపగండాను చూసి కాంగ్రెస్ నేతలను గ్రామాల నుంచి తన్ని తరుముతున్నారని కేటీఆర్ తెలిపారు. భట్టి విక్రమార్కకు, ఆయన క్యాబినెట్ మంత్రులకు దమ్ముంటే ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ఆరు - మిగతా3లో

## కేంద్రం తెలంగాణను పక్కన పెడుతుంది

- తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోంది
- కేంద్ర ప్రభుత్వం ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను పక్కన పెడుతోంది
- తెలంగాణకు రావాల్సిన సెమీ కండక్టర్ యూనిట్‌ను ఏపీకి తరలించారు
- ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది : ఐటీ మంత్రి శ్రీధర్



హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వంపై ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మరోసారి విమర్శలతో విరుచుకుపడ్డారు. తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని ఆరోపించారు. తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను పక్కన పెడుతోందని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన సెమీ కండక్టర్ యూనిట్‌ను ఏపీకి తరలించారని - మిగతా3లో

## కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీ నియామకం రద్దు

- గతంలో కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీల నియామకాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలు సుప్రీంకోర్టులో పిటిషన్
- గవర్నర్ కోటాలో కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీల నియామకంపై తాత్కాలికంగా స్టే
- తదుపరి విచారణను సెప్టెంబర్ 17కు వాయిదా



ఢిల్లీ

సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణ గవర్నర్ కోటాలో కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీల నియామకంపై తాత్కాలికంగా స్టేవిధించింది. గతంలో కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీల నియామకాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు - మిగతా3లో

# గతంతో పోలిస్తే 'ఓటర్-ఫ్రెండ్లీ'నే కదా!

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాల కంటే ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటరుకు ప్రయోజకరంగానే ఉందని వ్యాఖ్యానించింది. ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ కొనసాగించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం ఆధార్ మినహా అనేక డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకోవడాన్ని గుర్తుచేసింది. "గతంలో రాష్ట్రంలో నిర్వహించిన సమ్మరీ రివిజన్‌లో ఏడు ధ్రువపత్రాలను మాత్రమే అనుమతించారు. ఎస్ఐఆర్‌లో మాత్రం 11 డాక్యుమెంట్లను అనుమతించడం చూస్తుంటే ఓటరు అనుకూలంగానే కనిపిస్తోంది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక డాక్యుమెంట్లను వాస్తవానికి పరిగణనలోకి



తీసుకుంటున్నారు" అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దీనితో పిటిషనర్ తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ అవి అందరికీ అందుబాటులో లేవన్నారు. ఇందుకు పాస్‌పోర్టును ఉదహరించిన ఆయన.. రాష్ట్రంలో కేవలం ఒకటి, రెండు శాతం మంది దగ్గర మాత్రమే ఇవి ఉన్నాయన్నారు. ఇందుకు ధర్మాసనం స్పందిస్తూ.. రాష్ట్రంలో 36లక్షల మంది పాస్‌పోర్టు కలిగి ఉన్నారని, ఇది మంచి సంఖ్య మాదిరిగానే కనిపిస్తోందని అభిప్రాయపడింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ పేర్కొన్నారు. ఇదే అంశంపై ఆగస్టు 12న వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. పౌరసత్వానికి సాక్ష్యాలుగా ఆధార్, ఓటరు ఐడీ కార్డులను పరిగణనలోకి తీసుకోలేమన్న ఈసీ వాదనలతో ఏకీభవించింది. వీటిని బలపరిచే మరికొన్ని పత్రాలూ ఉండాలని.. అయితే, దీనిని స్వతంత్రంగా పరిశీలించాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఎన్నికల సంఘానికి ఈ అధికారం ఉందా అన్న అంశాన్ని మొదటగా నిర్ణయించాలని పేర్కొంది.

# నాడు సోనియా పేరు ఓటరు లిస్టులో ఎలా చేరింది? రాహుల్‌కు బీజేపీ కౌంటర్

**న్యూఢిల్లీ:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఎన్నికల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై పలు ప్రశ్నలు లేవనెత్తుతుండగా, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)దీనికి కౌంటర్ వేసింది. రాహుల్ తల్లి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ భారత పౌరురాలు కావడానికి ముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరును ఎలా చేర్చారని ప్రశ్నించింది. భారత ఓటర్ల జాబితా విషయంలో నాడు సోనియా గాంధీ చేసిన ప్రయత్నం ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించినట్లు స్పష్టమవుతోంది. అందుకే అనర్హులు, అక్రమ ఓటర్లను క్రమబద్ధీకరించడంపై రాహుల్‌కున్న వ్యతిరేకత ఇప్పుడు బయటపడుతోందంటూ బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా 'ఎక్స్' పోస్టులో పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరు తొలుత 1980లో ఓటర్ల జాబితాలో కనిపించింది . ఆమె భారతీయ పౌరురాలు కావడానికి మూడేళ్ల ముందే ఇది జరిగింది. అప్పటికి ఆమె ఇటాలియన్ పౌరసత్వాన్ని కలిగివున్నారు. ఆ సమయంలో గాంధీ కుటుంబం సఫ్దర్‌జంగ్ రోడ్డులోని నాటి ప్రధాని ఇందిర అధికారిక నివాసంలో ఉండేది. ఆ చిరునామాలో నమోదు చేసుకున్న ఓటర్లుగా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ,మేనకా గాంధీ పేర్లున్నాయి. 1980లో న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గం ఓటర్ల జాబితాను సవరించారు. ఈ సవరణ సమయంలో, సోనియా గాంధీ పేరు పోలింగ్



స్టేషన్ 145లో సీరియల్ నంబర్ 388లో జతచేశారు. అయితే ఆమె పౌరసత్వం విషయంలో పలువురి నుంచి వ్యతిరేకత వచ్చిన దరిమిలా ఆమె పేరు జాబితా నుండి తొలగించారు. 1983లో జరిగిన ఓటర్ల జాబితాల సవరణలో, సోనియా గాంధీ పేరు పోలింగ్ స్టేషన్ 140లోని సీరియల్ నంబర్ 236లో నమోదయ్యింది. ఇది 1983 జనవరి ఒకటిన జరిగింది. ఆమెకు 1983 ఏప్రిల్ 30న భారత పౌరసత్వం లభించిందని మాల్వియా తెలిపారు. భారత పౌరసత్వం లేకుండానే సోనియా గాంధీ పేరు రెండుసార్లు ఓటర్ల జాబితాలోకి ప్రవేశించిందని ఆయన ఆరోపించారు.

# అమితాబ్ పరువు తీస్తోంది.. సిగ్గులేని మనిషి : జయపై కంగన ఫైర్

సమాజ్‌వాదీ పార్టీ , రాజ్యసభ ఎంపీ జయాబచ్చన్‌పై హిమాచల్ ప్రదేశ్‌లోని మండికి చెందిన బీజేపీ ఎంపి కంగనా రనౌత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో తనతో సెల్ఫీ తీసుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని బచ్చన్ తోసేస్తున్న వీడియో వైరల్ అయిన నేపథ్యంలో కంగనా ఆమెపై తీవ్ర విమర్శలు చేసింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జయాబచ్చన్ వీడియోను షేర్ చేస్తూ ఇలా కామెంట్ చేసింది. "అత్యంత చెడిపోయిన, విశేషాధికారం కలిగిన మహిళ" అని అంటూ విమర్శలు గుప్పించింది. అంతేకాదు భర్త అమితాబ్ బచ్చన్ మర్యాదను మంట గలుపుతోందంటూ వ్యాఖ్యానించింది. "ఆమె అమితాబ్ బచ్చన్ భార్య కాబట్టి ప్రజలు ఆమె కోపతాపాలను/అర్థంలేని తనాన్ని సహించారు. సమాజ్‌వాదీ పార్టీ కోడిపుంజులా పందెంకోడిలా, ప్రవర్తింస్తోందంటూ ఎద్దేవా చేస్తే, ఎంత అవమానం, సిగ్గుచేటు" అని కంగనా మండిపడింది. ప్రస్తుతం కంగనా వ్యాఖ్యాలు నెట్టింట చర్చకు దారి తీశాయి. గతంలో జయాబచ్చన ఇలాంటి విమర్శలొచ్చిన సందర్భంలో కంగనా వెనకేసుకొచ్చింది. నిజం చెప్పాలంటే..ఆమె కోపిష్టిమనిషే కానీ అదే సమయంలో ఆమె గొప్ప వ్యక్తి అంటూ జయాను తెగ పొగిడేసింది. 1970లలో ఆమె సినీరంగంలో రాణించారని, సినీ పరిశ్రమలో అత్యంత గౌరవప్రదమైన మహిళల్లో ఒకరు అంటూ జయను కంగనా ప్రశంసించింది. సెల్ఫీ కోసం ఆశతో వచ్చిన అభిమానిని తోసేసి ఏం



చేస్తున్నావ్ (క్యా కర్ రహే హై ఆప్?) అంటూ ఆగ్రహం? వ్యక్తం చేసి పక్కకు నెట్టేశారు.దీంతో సదరు వ్యక్తి సారీ చెప్పారు. ఈ అనూహ్య పరిణామానికి అక్కడున్నవారంతా హతాశులైన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట్ హల్‌చల్ చేసింది. సింపుల్‌గా సెల్ఫీ వద్దు అంటే సరిపోయేది.. కానీ అతణ్ణి చేత్తో నెట్టివేయడం దారుణం అంటున్నారు. కొంతమంది యాటిట్యూడ్ అంటూ జయాబచ్చన్‌ను విమర్శించగా, మరి కొందరు జయ ప్రవర్తనను సమర్థించారు కూడా.

# 20 ఏళ్లకే దేశానికి అధ్యక్షుడు..! కట్‌చేస్తే..

నిండా 25 ఏళ్లు లేవు కానీ ఓ దేశానికి అధ్యక్షుడిగా పాలిస్తున్నాడు . అది కూడా స్వయం ప్రకటిత దేశం. ఆ దేశానికి స్వంతంగా జెండా, కేబినేట్, స్వంత కరెన్సీ కూడా ఉంది. ఇదంతా ఎక్కడ..? అంత చిన్న వయసులోనే అధ్యుకుడైన ఆ టీనేజర్ ఎవరు అంటే..?.. స్వయం ప్రకటిత దేశానికి అధ్యుడిగా ఉన్న ఆ వ్యక్తి డేనియల్ జాక్సన్. బ్రిటన్‌కి చెందినవాడు, ఆస్ట్రేలియా మూలాలు ఉన్న వ్యక్తి. ఆ దేశం పేరు ఫ్రీ రిపబ్లిక్ ఆఫ్ వెర్డిస్ అత్యంత ఆసక్తికర విషయం ఏంటంటే 18 ఏళ్ల వయసులోనే సొంతంగా ఓ దేశాన్ని క్రియేట్ చేసి తానే అధ్యక్షుడిగా ఉండాలని కలలు కనేవాడట. అలా క్రొయేషియా, సెర్బియా దేశాల మధ్య ఉన్న వివాదాస్పద భూమిని తన రాజ్యంగా ఎంచుకుని స్వయం ప్రకటిత దేశంగా మార్చాడు. వృత్తి రీత్యా డిజిటల్ డిజైనర్, గేమింగ్ ప్లాట్‌ఫామ్ రోబ్లాక్స్‌లో వర్చువల్ ప్రపంచాన్ని సృష్టించి వేతనం పొందేవాడు. అలాంటి ఈ వ్యక్తి ఈ వెర్రీ ఆలోచనతో మే 30, 2019న ఆ రెండు దేశాల మధ్య ఉండే వెర్రిస్ అనే ఈ వివాదాస్పద భూమిని స్వతంత్ర రిపబ్లిక్ దేశంగా ప్రకటించాడు. డానుబే నది ఒడ్డున దాదాపు 125 ఏకరాల్లో ఈ దేశం ఉంది. ఈ దేశానికి స్వంత జెండా, కేబినేట్, స్వంత కరెన్సీతో సహా సుమారు 400 మంది రిజిస్టర్ పౌరులు కూడా ఉండటం విశేషం. ఈ చిన్న దేశాన్ని స్థానికంగా 'పాకెట్ త్రీ' అని కూడా పిలుస్తారు.




ఊహకందని విధంగా నిర్బంధం, బహిష్కరణ..

హాయిగా అధ్యక్షుడి సాగిపోతున్న డేనియల్‌కి అక్టోబర్ 2023లో క్రొయేషియా దేశం నుంచి ఊహించని షాక్ తగిలింది. ఆ చిన్న దేశంలోని ఉంటున్న కొందరు స్థిరనివాసులను, ఆ దేశ అధ్యక్షుడిగా చెప్పుకునే డేనియల్‌ని క్రొయేషియా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఆ తర్వాత అతడిని దేశం నుంచి బహిష్కరించారు. ఇంత జరిగినా డేనియల్ తన చిన్న దేశాన్ని రిమోట్‌గా నడుపుతూనే ఉన్నాడు. క్రొయేషియా తనను జాతీయ భద్రతకు ముప్పు అని చెప్పి.. బహిష్కరించారని చెబుతున్నాడు డేనియల్. అంతేగాదు తాను ఏదోలా క్రొయేషియా దేశంతో శాంతియుతంగా ఒప్పందం చేసుకుని..ఈ చిన్న దేశాన్ని అధికారికంగా ప్రకటించేలా చేస్తానని నమ్మకంగా చెబుతున్నాడు. ఆ చర్చలు సఫలమై తన దేశం అధికారికంగా ప్రకటించబడిన వెంటనే తాను అధికారం నుంచి తప్పుకుంటానని కూడా అంటున్నాడు. తానొక సాధారణ పౌరుడిగానే ఉంటానని చెబుతున్నాడు. అదీగాక ఇది తాను సృష్టించిన దేశమే కాబట్టి దీన్ని చూసి గర్విస్తుంటానని, తనకు అదే చాలని గొప్పగా చెబుతున్నాడు డేనియల్.

ఈ చిన్న దేశంలో పౌరసత్వం కోసం..

ఇక డేనియల్ సృష్టించిన ఈ దేశానికి పౌరుడిగా మారాలంటే..వైద్యం లేదా పోలీసింగ్ అనుభవం వంటి నైపుణ్యాలు ఉంటే చాలట. దెబ్బకు సులభంగా ఆ దేశ పౌరసత్వం లభించేస్తుందట. అలాగే తమ దేశానికి చేరుకోవడానికి ఏకైక మార్గం క్రొయేషియా నగరం ఒసిజెక్ నుంచి పడవ మార్గం ద్వారా చేరుకోవాలట.

## నా ప్రాణానికి ప్రమాదం..

వీర్ సావర్కర్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం కేసు దాఖలైంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది పుణేలో ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. 'ఓట్ల చోరీ' అంశాన్ని



బహిర్గతం చేసిన తర్వాత భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయని పిటిషన్‌లో న్యాయవాది మిలింద్ పవార్ పేర్కొన్నారు. బీజేపీ నేత ఆర్ఎన్ బిట్టు రాహుల్ గాంధీ 'ఉగ్రవాది' అని సంబోధించారు. మరో బీజేపీ నేత తర్వింద్ మార్వా సైతం బహిరంగంగానే బెదిరింపులకు దిగిన విషయాన్ని ప్రస్తావించారు. రాహుల్ గాంధీ సరిగ్గా నడుచుకోవాలని.. లేకపోతే ఆయనకు అమ్మమ్మకు పట్టిన గతేపడుతుందని హెచ్చరించారు. ఈ కేసులో ఫిర్యాదుదారుడు సాత్యకి సావర్కర్, గాడ్సే కుటుంబాలతో ఉన్న సంబంధాన్ని సైతం ప్రస్తావించారు. ఫిర్యాదుదారుడి వంశపారంపర్యత, ప్రస్తుత రాజకీయ వాతావరణంతో ముడిపడి ఉన్న హింసాత్మక, రాజ్యాంగ వ్యతిరేక ధోరణులను దృష్టిలో ఉంచుకుని, వినాయక్ సావర్కర్ భావజాలాన్ని విశ్వసించే వ్యక్తుల వల్ల రాహుల్ గాంధీకి హాని జరుగవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ హత్యను ప్రస్తావరించారు. మహాత్మాగాంధీ హత్య కుట్ర ఫలితంగా జరిగిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ విచారణకు హాజరయ్యే సమయంలో భద్రత కల్పించాలని కోరారు. కేసు వివరాల్లోకి వెళితే.. 2023 మార్చిలో రాహుల్ గాంధీ లండన్‌లో చేసిన ప్రసంగం సావర్కర్‌ని అవమానించేలా ఉందంటూ సాత్యకి సావర్కర్ 2025 జనవరిలో పుణే కోర్టులో పరువు నష్టం కేసును వేశారు. సావర్కర్‌తో పాటు మరికొందరు కలిసి ఓ ముస్లిం వ్యక్తిని కొట్టడం ఆనందంగా భావించారని రాహుల్ తన ప్రసంగంలో పేర్కొన్నారంటూ సాత్యకి ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు సావర్కర్ గౌవవానికి భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు. సావర్కర్ తన రచనల్లో అలాంటివేమీ పేర్కొనలేదన్నారు. ఐపీసీ సెక్షన్ 500 కింద రాహుల్‌ను దోషిగా నిర్ధారించాలని.. 377 సీఆర్పీసీ కింద పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా కేసును కోర్టు సెప్టెంబర్ 10న విచారించనున్నది.

## ట్రంప్ టారిఫ్‌ల వేళ.. మాస్కోకు విదేశాంగ మంత్రి జైశంకర్



**ఇంటర్నెట్ డెస్క్:** పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని..లేదంటే అధిక పన్నులు విధిస్తామని అమెరికా భారత్‌పై బెదిరింపులకు దిగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 20-21 తేదీలలో మాస్కోలో పర్యటించనున్న విదేశాంగ మంత్రి ఇరుదేశాల మధ్య సంబంధాలపై ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో చర్చలు జరపనున్నట్లు సమాచారం. కాగా జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్ ప్రస్తుతం మాస్కో పర్యటనలో ఉన్నారు. భారీ సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ...రష్యాతో స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్ అడుగులువేస్తోంది. ఇందులో భాగంగానే భారత ప్రధాని మోదీ ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక బంధం బలోపేతంతో పాటు పెట్టుబడులు, వాణిజ్యం, ఆర్థిక విషయాలపై చర్చించుకున్నారని దిల్లీ, మాస్కోల నుంచి విడివిడిగా విడుదలైన అధికారిక ప్రకటనలు తెలిపాయి. ఉక్రెయిన్‌తో ఘర్షణ తాజా పరిస్థితిని పుతిన్ వివరించగా శాంతియుత చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్న తన సూచనను ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ ఏడాది చివర్లో భారత్ పర్యటనకు వచ్చే పుతిన్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నట్లు రాసుకొచ్చారు. మరో వైపు 15వ తేదిన పుతిన్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అవ్వనున్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు, ఉక్రెయిన్‌తో యుద్ధం, వాణిజ్య ఒప్పందాలు మొదలైన విషయాలపై వీరిరువురు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొనే అవకాశముంది.

## స్నాతకోత్సవంలో తమిళనాడు గవర్నర్‌కు షాక్ ఇచ్చిన విద్యార్థిని.. ఆమె ఏం చేసిందంటే?



చెన్నై: యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న తమిళనాడు గవర్నర్‌కు విద్యార్థిని షాక్ ఇచ్చింది. వేదికపై ఉన్న ఆయనను దాటి వెళ్లింది. గవర్నర్ చేతుల మీదుగా కాకుండా వైస్ ఛాన్సలర్ నుంచి డిగ్రీని అందుకున్నది. డీఎంకే నేత భార్య అయిన ఆ విద్యార్థిని చర్యకు సంబంధించిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బుధవారం తిరునెల్వేలిలోని మనోన్మణియం సుందరనార్ విశ్వవిద్యాలయం (ఎంఎస్‌యు) 32వ స్నాతకోత్సవ వేడుక జరిగింది. గవర్నర్ ఆర్ఎన్ రవి నుంచి డిగ్రీలు అందుకునేందుకు విద్యార్థినులు బారులు తీరారు. ఆయన చేతుల మీదుగా డిగ్రీ పట్టా స్వీకరించారు. కాగా, విద్యార్థిని జీన్ జోసెఫ్ అందరిని ఆశ్చర్యపరిచింది. వేదికపై ఉన్న గవర్నర్ రవిని దాటి ముందుకు వెళ్లింది. ఆయన చేతుల మీదుగా కాకుండా గవర్నర్ పక్కన ఉన్న వైస్ ఛాన్సలర్ చంద్రశేఖర్ నుంచి డిగ్రీ పట్టా స్వీకరించింది. ఆ తర్వాత గవర్నర్ వైపు తిరిగి ఆయనకు ధన్యవాదాలు చెప్పింది. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం, గవర్నర్ ఆర్ఎన్ రవి మధ్య పెండింగ్ బిల్లులతోపాటు పలు అంశాలపై విభేదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో డీఎంకే నాగర్‌కోయిల్ డిప్యూటీ సెక్రటరీ ఎం రాజన్ భార్య అయిన పీహెచ్డీ విద్యార్థిని జీన్ జోసెఫ్ ఇలా వ్యవహరించింది. గవర్నర్ చేతుల మీదుగా డిగ్రీ పట్టా అందుకునేందుకు ఆమె తిరస్కరించింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# భాగ్యనగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్

**హైదరాబాద్ :** భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది. దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు పులిస్టాప్ పడ్డట్టే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు?భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది. దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు పులిస్టాప్ పడ్డట్టే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు? ఇందులో కొత్తదనం ఏముంది? తెలుసుకుందాం.హైదరాబాద్ మహానగర వాసులను నిత్యం వేధిస్తున్న వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పూర్తి ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్‌కు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే పనులు దాదాపు పూర్తి అయ్యాయి. నాంపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో పబ్లిక్ అండ్ ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం అయినా ఎట్టకేలకు పూర్తి అయింది.మహానగర వాసులను వేధిస్తున్న పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు నాంపల్లి మెట్రో రైల్ స్టేషన్ సమీపంలో ఉన్న హెచ్ఎంఆర్‌కు చెందిన అర ఎకరం స్థలంలో 15 అంతస్తులలో ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది. ఇందులో 10 అంతస్తుల్లో వాహనాల పార్కింగ్ సౌకర్యం..



మరో ఐదు అంతస్తుల్లో కమర్షియల్ షాపులు, రెండు స్క్రీన్‌లతో కూడిన థియేటర్ కూడా నిర్మించారు. పబ్లిక్, ప్రైవేట్ విధానంలో దాదాపు రూ. 100కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టుని నిర్మాణం జరిగింది. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దేశంలోనే తొలిసారిగా జర్మన్ పాలిస్ పార్కింగ్ విధానంలో, తక్కువ స్థలంలో ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసేలా ఈ ప్రాజెక్టును చేపట్టినట్టు మెట్రో ఎండీ ఔూ రెడ్డి వివరించారు.ఈ కాంప్లెక్స్‌లో మొత్తం 15 అంతస్తులు ఉంటాయి. ఇందులో 3 బేస్‌మెంట్లు, 7 పైఅంతస్తులు కలిపి మొత్తం 10 అంతస్తుల్లో పార్కింగ్ సదుపాయం ఉంటుంది. మరో 5 అంతస్తులను కమర్షియల్ పర్పస్ కేటాయించారు. ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌లో అన్ని రకాల సదుపాయాలు కలిగిన రెండు సినీ థియేటర్‌లను కూడా ఏర్పాటు చేశారు. 11వ అంతస్తులో నగర వీక్షణ కోసం గ్యాలరీని ఏర్పాటు చేశారు. మొత్తం 10 పార్కింగ్ అంతస్తుల్లో 200 పైగా కార్లు, 200 వరకు టూ వీలర్ పార్కింగ్ చేయవచ్చుని, ఈ ప్రాజెక్టు ద్వారా నగర ప్రజలకు ప్రపంచ స్థాయి పార్కింగ్ అనుభవం అందించనున్నామని అధికారులు అంటున్నారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

**నిజామాబాద్ :** పారిశుధ్యం పడకేసింది. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పా లన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెం డు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బందికరంగా మారిం ది. పల్లెల్లో పారిశుధ్యం లోపించి అస్తవ్యస్తంగా మారాయి. వీధుల్లో చిన్న గుంత ఏర్పడినా పూడ్చేవారే కరువయ్యారు.ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతున్నది. ఈగలు, దోమల బెడద పెరిగి వ్యాధులు వి జృంభిస్తున్నాయి. పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బంది కరంగా మారింది.గ్రామాల్లో ఏమైనా సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి మండలంలో ప్రత్యేకాధి కారుల పాలనలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. గ్రామాల్లో సర్పంచ్ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. గ్రామాల్లో ఎక్కడ చూసిన చెత్తాచెదారం పేరుకుపోయింది.పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు నామమాత్రంగా పని చేస్తున్నారు. గ్రామాల్లో, పలుచోట్ల వీధి దీపాలు చాలా రోజుల నుంచి వెలగడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో గ్రామాల్లోని పరిస్థితి అధ్వానంగా తయారైంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో, పల్లె, పట్టణ ప్రగతి పేరిట ప్రతినెలా జిల్లాకు రూ.12 కోట్ల నుంచి రూ.16 కోట్లు ఇచ్చి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టింది.గ్రామాలకు కేంద్రం నిధులు ఇచ్చినా ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆపలేదు. దాంతో రాష్ట్రంలోని పల్లెలు కొత్త రూపు సంతరించుకు న్నాయి. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలు దారుణంగా మారాయి.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పద్దెనిమిది నెలలు దాటినా ఇటు రాష్ట్రం నుంచి అటు కేంద్రం నుంచి పంచాయతీల కు నిధులు రావడం లేదు. ఇటీవల కాంగ్రెస్ సర్కారు ఎంతో ఆర్భాటంగా స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమం నిర్వహించినప్పటికీ నయాపైసా ఇవ్వకపోవడంతో తూతూ మంత్రంగా జరిగిపోయింది. ప్రస్తుతం ఏ గ్రామానికి వెళ్లినా మురికి గుంతలు, చెత్తా చెదారంతో నిండిన వీధులు, పెరుగుతున్న పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి.మండలంలో 31 గ్రామ పంచాయతీలుండగా గ్రామ పంచాయతీలకు నెలనెల రావాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు జమ



కాకపోవడంతో జీపీల నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారింది. అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు ఉన్నప్పటికీ వారితో పని చేయించే వారు లేరు. సర్పంచులు లేక, ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో కార్యదర్శికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో వారు ఏ గ్రామంలో ఉంటున్నారో తెలియని పరిస్థితి ఉంది సర్పంచుల పదవీ కాలం పూర్తయిన తర్వాత పల్లెల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై పడింది. జిల్లాలోని ఆయా పంచాయతీల్లో సెక్రటరీలు చేసిన అప్పులు ఒక్కొక్కరివి రూ.50 వేల నుంచి రూ. లక్షల వరకు ఉన్నట్లు సమాచారం.ప్రభుత్వం ఇటీవల ఉద్యోగుల బదిలీలకు జీఓ తీసుకురావడంతో ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న పంచాయతీ సెక్రటరీలు కూడా తమ అర్హతను బట్టి ఎక్కడి వెళ్లాలో వెతుక్కునే పనిలో, పడి బదిలీ అయ్యారు. మరోపక్క బదిలీ అయినా సెక్రటరీలు తాము ఖర్చులు చేసిన బిల్లులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు సెక్రటరీలు మదనపడుతున్నారురోజు వారీగా చెత్తను తొలగించక పోవడంతో రోడ్లపైనే చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కొన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందడం లేదు. వీధి దీపాలు ఎప్పుడు వెలుగుతున్నాయో, ఎప్పుడు ఆరిపోతున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. సర్పంచులు ఉంటే తాము వారికి సమస్యలు తెలిపిన వెంటనే పరిష్కరించేవారని,ఇప్పుడు అధికారులు ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉందనిప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల బాగోగులు ప్రజా ప్రభుత్వ పాలనలో బాగుపడాలి. అంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ప్రత్యేక అధికారుల పాలన నుండి స్థానిక సర్పంచ్ల పాలనలోకి చేరితే అధికారులకు ప్రజలకు సమన్వయంగా ఉంటుందని స్థానిక గ్రామ ప్రజలు పలువురు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలనలో పరిపాలన కొనసాగుతుందని ప్రభుత్వం నుండి సమయానికి నిధులు రాకపోవడంతో కొన్ని సందర్భాలలో తమ చేతి నుండి డబ్బులు ఖర్చు చేసి గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులు చెత్త ట్రాక్టర్లు గాని త్రాగునీటి సమస్యకు గ్రామాలు గ్రామాలలో మోటార్ల రిపేర్ లు, పైప్ లైన్ మరమ్మత్తులు, వీధి దీపాలకు, పలు సమస్యలకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులుగా ఉన్న వారే చేతి నుంచి డబ్బులు ఖర్చు చేసి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన తర్వాత తీసుకోవడం జరుగుతుందని మండల పరిషత్ అధికారి తెలిపారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.c

# 80 మార్కులకే టెన్త్ పరీక్షలు

**హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో కీలక మార్పులు చేస్తున్నట్లు విద్యాశాఖ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే దీనిపై తాజాగా యూటర్న్ తీసుకుంది. ఈ ఏడాదికి పాత పద్ధతిలోనే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఉంటాయని తెలంగాణ విద్యాశాఖ తాజాగా వెల్లడించింది. అయితే పదో తరగతి పరీక్షల్లో 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం కొనసాగించాలని, 80 శాతం ఎక్స్‌టర్నల్ మార్కులకు కేటాయించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.నిజానికి, పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది నవంబర్‌లో ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. మొత్తం వంద మార్కులకు పరీక్షలు నిర్వహించాలని పేర్కొంది. అయితే ఈ నిర్ణయంపై సర్కార్ వెనక్కి తగ్గింది. పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. దీంతో 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం యథావిధిగా కొనసాగించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ ఏడాదికి అసలు ఇంటర్నల్ మార్కులు ఉంటాయా? లేదా? అనే అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతున్న నేపథ్యంలో రేవంత్ సర్కార్ ఈ మేరకు ప్రకటన జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులకు క్లారిటీ లభించింది. ఇటీవల ఢిల్లీలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడిన



పాఠశాల విద్యాశాఖ ఈ మేరకు పాత విధానాన్నే కొనసాగించాలని నిర్ణయం తీసుకుంది.

## అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

వీడియో కాన్ఫరెన్స్‌లో అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి కీలక సూచనలు చేశారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మార్గనిర్దేశం చేశారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని నిర్దేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. హైదరాబాద్ నగరంలోని మూడు కమిషనరేట్‌లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోల్లో అలర్ట్ చేయాలని దిశా నిర్దేశం చేశారు. పరిస్థితులను బట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాని సూచించారు. ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సమాచార శాఖ మీడియాకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

**నీటిపారుదల శాఖలో సెలవులు రద్దు: మంత్రి ఉత్తమ్**

నీటిపారుదల శాఖలో సెలవులు రద్దు చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. నీటిపారుదల శాఖలో అన్ని విభాగాలకు సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాజెక్టులు, అనకట్టలు, కాల్వలతో పాటు చెరువులపై నిఘా పెంచాలని దిశానిర్దేశం చేశారు. విపత్తు సూచనలు కనిపిస్తే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మార్గ నిర్దేశం చేశారు.

## కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీ నియామకం రద్దు

-మొదటిపేజీ తరువాయి

చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం బీఆర్ఎస్ నేతల పిటిషన్‌పై సుప్రీం ఇవాళ కీలక తీర్పును వెల్లడించింది. కోదండరామ్, అమీర్ అలి ఖాన్‌ల నియామకాల స్టేవిధించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది.

**తీర్పు ఇలా వస్తుందని అనుకోలేదు: ఆమీర్ అలీ ఖాన్**

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియాకం రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పుపై ఆమీర్ అలీ ఖాన్ మీడియాతో మాట్లాడారు. 'సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతాను. కొద్ది సేపటి క్రితమే సుప్రీం కోర్టులో జరిగిన విషయాల గురించి తెలుసుకున్నారు. నేను మొన్నటి వరకు జర్నలిస్టును. నాకు ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదు. నాటి ప్రభుత్వ పెద్దలు ఇంకా ఏం మాట్లాడలేదు.ఇదే అంశంపై న్యాయ పోరాటం చేస్తాం' అని అన్నారు.

## కేంద్రం తెలంగాణను పక్కన పెడుతుంది

-మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడం జరిగింది. రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ.. అన్ని అనుమతులను పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు అక్కడ ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని స్పష్టం చేశారు. ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యలతో అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటోందని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**తెలంగాణ పట్ల ఎందుకింత వివక్ష..**

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఒక పరిపాలనా లోపం కాదని.. తెలంగాణ పట్ల కావాలని చూపిస్తున్న సవతి తల్లి ప్రేమ అని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారుల హామీలు, స్పష్టమైన ప్రణాళిక ఉన్న ఒక రాష్ట్రాన్ని పక్కన పెట్టి.. కేవలం కాగితాలపై ఉన్న ఒక ప్రతిపాదనకు ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు తెలుసుకున్నారు

-మొదటిపేజీ తరువాయి

గ్యారంటీలు అమలు చేశామని చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ గ్రామం నుంచి వీళ్ళని తరిమి వేయకుంటే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాలు విసిరారు. గ్యారంటీ కార్డులు దాచుకోండి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఒక్క గ్యారెంటీని సరిగ్గా అమలు చేయలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ మోసాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారని వ్యాఖ్యానించారు.

**కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవాలి.. పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై, లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు వర్ష బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి, ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఇప్పటికే అన్ని రంగాల్లో విఫలమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నా, లేకపోయినా.. ప్రతిపక్షంగా మన బాధ్యత ఎక్కువని గుర్తుచేస్తూ, బీఆర్ఎస్ కార్యకర్తలు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు, పాలు, ఆహారం, మందులు, బట్టలు వంటి కనీస అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. అత్యవసర వైద్య అవసరాల కోసం కూడా అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయక చర్యల్లో స్థానిక ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు

## రెండేళ్లైనా ఇంకా ఎప్పుడు?

-మొదటిపేజీ తరువాయి


సామర్థ్యం కలిగి ఉండడం, కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జిల్లాలో గత పదేళ్లుగా అధికారంలో లేకపోయినా పార్టీని నమ్ముకుని ఉం డడంతోపాటు అదేవిధంగా అభ్యర్థుల విజ యం కోసం శ్రమించిన నాయకులు, బీసీ వర్గాల నుండి ప్రాధాన్యత లభిస్తుందని ఆశిస్తున్నారు. ఇటీవల జిల్లా ఇంచార్జి అద్దంకి దయాకర్ నియోజకవర్గాల వారీగా సమావేశమై నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారి పేర్లను సేకరించిరు.నియోజకవర్గానికి ఇద్దరి పేర్ల చొప్పున సీల్ కవర్ను పీసీసీ అధ్యక్షుడితోపాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనా క్షి నటరాజ్, సీఎం రేవంత్ రెడ్డి ముందుంచారు. రాష్ట్రస్థాయి చైర్మన్ పదవులు ఆశిస్తు న్నవారిలో మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మో హన్, బీసీ నాయకుడు వైద్యుల అంజన్ కు మార్, హుజూరాబాద్ నుండి పత్తి కృష్ణారెడ్డి, వేములవాడ నుంచి మనోహర్ రెడ్డి, సి రిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డిలు ఉన్నారు.రాష్ట్రస్థాయి డైరెక్టర్ స్థానా లు ఆశిస్తున్నవారిలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ, మాజీ కార్పొరేటర్ అర్ష కిరణ్మయితోపాటు ప్రస్తుత డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పార్టీ నాయకులు ఈశ్వర్ గౌడ్, పులి ఆంజనేయు లు గౌడ్, సుజిత్ కుమార్, అరుణ్ తోపాటు పలువురు ఉన్నారు. సీల్ కవర్లో ఎవరి పేర్లు ఉన్నాయో, మంత్రులు ఎవరి పేర్లు సూచిస్తున్నారో నామినేటెడ్ పదవుల భర్తీ అనంతరం తేలనుంది.వివాదాలకు తావులేకుండా పో స్టులు భర్తీ చేయాలని అధిష్టానం ఆలోచిస్తున్నట్లుతెలిసింది.

## సంపాదకీయం

# పొదుపుకు పిసినారితనానికి తేడా!

ధనం మూలం ఇదం జగత్ – ప్రపంచం ధనంతోనే నడుస్తుంది. డబ్బు ఎవరికీ చేదు కాదు. ధనమేరా అన్నిటికీ మూలం. ధనం విలువ తెలుసుకొనుట మానవ ధర్మం. డిజిటల్ యుగంలో ఆర్థిక వనరులే అన్నింటినీ శాసిస్తున్నాయి. నేటి మానవ బంధాలన్నీ వాణిజ్య బంధాలుగా మారాయి. డబ్బు సంపాదించడం ఒక ఎత్తు, సంపాదించిన డబ్బును వినియోగించడం మరో ఎత్తు. ఎంత సంపాదించామన్నదాని కన్న ఎంత ఆదా చేస్తున్నామన్నది ముఖ్యమని మన జీవిత అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. ఆర్థిక క్రమశిక్షణ కొరవడిన కుటుంబాలు బజారున పడడం చూస్తున్నాం. ఆదాయాన్ని క్రమ ప్రణాళికతో ఖర్చు చేయడం వల్ల ఆ వ్యక్తితో పాటు కుటుంబం కూడా సుఖ సంతోషాలతో, ధైర్యంగా జీవనయానం కొనసాగిస్తారు. అనాలోచితంగా, విచ్చలవిడిగా ఖర్చు చేసిన వారు ఎంత సంపాదించినా ప్రయోజనం శూన్యమే. నేటి ఆదాయం రేపటికి పునాది కావాలి. ఆర్థిక క్రమశిక్షణ చిన్నతనం నుంచే అలవాటు కావాలి. ఉన్నత విద్యావంతుల్లో కూడా ఆర్థిక నిరక్షరాస్యత కనిపిస్తున్నది. ఆర్థిక అవగాహన లేమితో కుటుంబాలు అశాంతి నెలవులుగా మారుతున్నాయి. నేటి పిల్లలు, యువతలో ఆర్థిక నిరక్షరాస్యత రాజ్యమేలుతున్నది. ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని, ఆదాయంలో ఎంత పొదుపు చేశామన్నదే ప్రధానమని మరిచిన ఏఐ ప్రపంచంలో మనం ఉన్నాం. నేటి పిల్లల నుంచి కురువృద్ధుల వరకు అందరికీ ఆర్థిక అక్షరాస్యత కల్పించటానికి ప్రతి ఏట 14 ఆగష్టున “జాతీయ ఆర్థిక అవగాహన దినం” లేదా “నేషనల్ ఫైనాన్సియల్ అవేర్నెస్ డే” పాటించడం జరుగుతోంది. మన విద్యా వ్యవస్థలో కూడా ఆర్థిక అక్షరాస్యతను బోధించడం లేదు. చిన్న పిల్లలకు పాకెట్ మనీ ఇచ్చినపుడు వారు ‘గల్ల గురిగి’లో వేసి దాచుకోవడం మనకు తెలుసు. అదే అలవాటు క్రమంగా ఆర్థిక క్రమశిక్షణకు పునాదిగా మారుతుంది. చిన్నతనంలోనే విచ్చలవిడిగా ఖర్చు చేయడం అలవాటు అయితే రేపటివారి భవిత అంధకారంలోకి జారిపోవడం ఖాయమని తెలుసుకోవాలి. పిల్లాడి స్థాయిలో అలవాటు అయిన ఆర్థిక క్రమశిక్షణ రేపటి కుటుంబ శాంతికి పునాదిగా మారుతుంది. జాతీయ ఆర్థిక అవగాహన దినం వేదికగా వేతనం పొందడం, పొదుపు చేయడం, ఆర్థిక ప్రణాళికలు వేయడం, కనీస ఖర్చులు చేయడం, తప్పని పరిస్థితుల్లో అప్పు చేయడం, ఆస్తులను పెట్టుకోవడం లేదా కాపాడుకోవడం లాంటి అంశాలను అవగాహన కలిగించాలి. మన నెలసరి ఆదాయంలో కొంత కుటుంబ ఖర్చులకు, కొంత పిల్లల చదువులకు, కొంత అత్యవసర సామాజిక ఖర్చులకు వెచ్చించిన పిదప తప్పనిసరిగా కొంత డబ్బును పొదుపు లేదా ఆదా చేయడం అలవాటుగా మారాలి. నేడు పొదుపు చేసిన ధనం రేపటి ఊహించని అత్యవసర సమయాల్లో మనల్ని ఆదుకుంటుంది. పొదుపు చేసిన డబ్బును సరైన పద్ధతిలో పెట్టుబడి పెడుతూ, మన ఆస్తిని పెంచుకోవచ్చు. ఉద్యోగ నిర్వహణలో నైపుణ్యాలు ఉన్నట్లే, మన ఆదాయాన్ని సరైన పద్ధతిలో ఖర్చు చేసే ఆర్థిక నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలి. చిరిగిన బట్టలు వేసుకోవడం, తెగిన చెప్పును తిరిగి తిరిగి వాడడం, సనీస అవసరాలకు ఖర్చు చేయకపోవడం, తింటే ఖర్చు అవుతుందని కాలే కడుపుతో పడుకోవడం లాంటివని పిసినారి గుణాలుగా భావిస్తాం. విలాసాలను కూడా కనీస అవసరాలు అనుకుంటూ, గోరుతో పోయే దానిని గొడ్డలి దాకా తెచ్చుకున్నట్లు, తక్కువ ఖర్చుతో జరిగే పనికి అనేక రెట్లు అధికంగా ధనాన్ని నీటి వలె ఖర్చు చేయడం వల్ల భవిష్యత్తు చిక్కుల్లో పడుతుంది, రుణ విష వలయంలోకి నెట్టి వేస్తుంది. డబ్బు ఉన్నపుడు ఎగిరి పడడం, లేనప్పుడు కుంగి పోవడం ధీరత్వం కాదు. అప్పులు చేయడం, ఆర్థిక చిక్కులతో ఆత్మహత్య చేసుకోవడం వీరత్వం కాదు. ప్రాధాన్యాలను మరిచి విచక్షణారహితంగా ఖర్చు చేయవద్దు. కనీస అవసరాలకు, విలాసాలకు మధ్య వ్యత్యాసం తెలుసుకోవాలి. మన పిల్లలకు పాఠశాల స్థాయి నుంచి కంప్యూటర్ లిటరసీ నేర్పిలట్లే, ఆ చిన్నారులకు ఫైనాన్సియల్ లిటరసీ కూడా నేర్పాలి. ఆకర్షణీయ వేతనం అందించిన విద్యకు సరి సమానంగా ఆదాయాన్ని ఖర్చు చేసే ఆర్థిక అక్షరాస్యత కూడా అవసరమని తెలుసుకోవాలి. చాప ఉన్నంత వరకే కాళ్లు చాపుకున్నట్లు, ఆదాయ పరిమితులను గమనించి ఖర్చులను కుదించుకోవాలి. అనారోగ్యాలు, ప్రమాదాలు చెప్పి రావు కాబట్టి రేపటి అత్యవసరాలను నేటి పొదుపు ఆదుకునే విధంగా ప్రణాళికలు వేసుకోవాలి. దీపం ఉన్నప్పుడే ఇళ్లు చక్క బెట్టుకున్నట్లు, డబ్బు ఉన్నపుడే ఆదా చేయడం నేర్చుకోవాలి. మన నెలసరి ఆదాయంలో కొంత మొత్తం పొదుపు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలుసుకోవాలి. ఆదా చేసిన వ్యక్తుల్లో ధైర్యం, మనో శాంతి, భయం తొలగడం, ప్రతికూల సమయాలను ఎదుర్కోగలగడమనే ధీమా, కుటుంబ సభ్యుల భద్రత, ఆనంద ఆరోగ్యకర వాతావరణం, పిల్లలకు ఆర్థిక క్రమశిక్షణ అలవడడం, ఆస్తులను పెంచకపోవడం, పిల్లలకు ఉన్నత చదువులను అందించగలగడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ప్రేమ పేరుతో గాని లేదా ఫాల్స్ ప్రిస్టేజ్ కోసం అంటూ పిల్లలు లేదా యువత అడిగినంతనే అధిక మొత్తంలో డబ్బును అందించడం వల్ల ఆ చిన్నారులకు లేదా యువతకు విచ్చలవిడిగా ఖర్చు చేయడం దురలవాటుగా మారుతుంది. నేడు చేసిన పొదుపు రేపటికి భరోసాను అందిస్తుంది. కుటుంబ అవసరాలు, పిల్లల విద్యకు తగిన ఖర్చులకు వెనకాడకుండా కొంత సొమ్మును విధిగా పొదుపు చేయాలి. ఉద్యోగంలో చేరిన రోజే పదవి విరమణ తేదీ ఖరారు అవుతుంది కాబట్టి తొలి నాళ్ల నుంచే పొదుపు మార్గం ఎంచుకోవాలి. ఆర్థిక క్రమశిక్షణతో వృత్తిలో ఎదుగుదల, సాఫీగా వైవాహిక జీవితం కొనసాగడం, స్వంత ఇల్లు కల సాకారం కావడం, పిల్లలకు ఉన్నత విద్య అందించడం, ఊహించని ఖర్చులను తట్టుకోవడం, వాహనాలను కలిగి ఉండడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ‘తెలియక పోవడం తప్పు కాదు, తెలిసి పొదుపు చేయకపోవడం తప్పు’ అని గమనించాలి. ఆర్థిక క్రమశిక్షణ కొరవడిన కుటుంబాల్లో గొడవలు, అప్పుల బాధలు, అశాంతి, భవిష్యత్తు పట్ల అనిశ్చితి, మానసిక ఒత్తిడితో అనారోగ్యాలు,:కుటుంబ పోషణలో ఇబ్బందులు, పిల్లల పెంపకంలో అవాంతరాలు లాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురవుతాయి. మన పిల్లలకు విద్యతో పాటు మంచి అలవాట్లు, మానవీయ విలువలు, వ్యక్తిత్వ వికాసం, కనీస కంప్యూటర్ పరిజ్ఞానం, ఆర్థిక అక్షరాస్యత లాంటి అంశాలను తప్పనిసరిగా నేర్పించడా నేటి తల్లితండ్రులతో పాటు ఉపాధ్యాయుల బాధ్యత అని మరువరాదు. నాడు నగదుతో మాత్రమే జరిగిన క్రయవిక్రయాలు నేటి యువత చేతుల్లో క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, ఆన్‌లైన్ చెల్లింపులు, ఈ-వాణిజ్యాలు లాంటి సౌకర్యాలు కొన్ని సందర్భాల్లో ప్రమాదకర పరిస్థితులకు దారి తీయడం చూస్తున్నాం. నేటి యువత ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యాన్ని తెలుసుకొని, పొదుపుకు ప్రాధాన్యమిస్తూ, ఖర్చులకు పరిమితులను ఏర్పరచుకొని ముందుకు సాగితే వారి భవిష్యత్తు సాఫీగా, ఆనందంగా కొనసాగుతుంది.

# భారత స్వాతంత్ర్య చట్టం 1947



పొట్ట కోటికోసం, సుగంధ ద్రవ్యాల వ్యాపారార్థం 1498లో వాస్కోడగామా కాలికట్ లోని కోజికొడ్ ఓడ రేవులో కాలూనినది మొదలు ఐరోపా వర్తకుల రాకపోకలు భారత ఉప ఖండంలో ప్రారంభమైనాయి. 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో రాబర్ట్ క్లైవ్ నేతృత్వంలోని బ్రిటీష్ సైన్యం బెంగాల్ నవాబుపై విజయం సాధించ టంతో, భారత దేశంలో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన ప్రారంభమైంది. 1773 రెగ్యులేటింగ్ చట్టం, 1784లో చేసిన ఇండియా చట్టం, 1833 చార్టర్ చట్టం మెదలైన చట్టాలు భారతదేశంలో బ్రిటీష్ అధికారాన్ని సుస్థిరం చేశాయి. 1849 పంజాబ్ ఆక్రమణ తరువాత అనేక చిన్నచిన్న తిరుగుబాట్లు, అనంతరం 1857 సిపాయిల తిరుగుబాటు ఫలితంగా, బ్రిటీష్ వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనను రద్దు చేసి విక్టో రియా రాణి పరిపాలనను ప్రవేశ పెట్టారు. భారత పాలనా వ్యవహారాలను చూసుకోవటానికి వైస్రా యిని నియమించారు. ఈ విధంగా భారతదేశం నేరుగా బ్రిటీష్ పాలనలోకి వచ్చింది. 90 ఏళ్ల స్వాతంత్ర్య పోరాట క్రమాల అనంతరం చివరి బ్రిటీష్ గవర్నర్ జనరల్ అయిన విస్కౌట్ లూయిస్ మౌంట్ బాటెన్ 1947 జూన్ 3 న బ్రిటీష్ ఇండియాని లౌకిక భారత దేశం గాను, ఇస్లామిక్ పాకిస్తాన్ గాను విభజిస్తున్నట్లు ప్రకటిం చారు. 1947 ఆగస్టు 14న పాకిస్తాన్, 1947 ఇవ్వబడుతుంది. ఆగస్టు 15 న భారత దేశం స్వతంత్ర దేశాలుగా అవతరించాయి. భారత స్వాతంత్ర్య చట్టం 1947 అన్నది బ్రిటిషు ఇండియాను భారతదేశం, పాకిస్తాన్ అన్న రెండు స్వతంత్ర డొమినియన్లుగా విభజించేందుకు యునైటెడ్ కింగ్ డమ్ పార్లమెంటు చేసిన చట్టం. జూలై 18, 1947న ఈ చట్టం రాజ సమ్మతి పొందింది. సంప్రదింపుల అనంతరం జవహర్ లాల్ నెహ్రూ, వల్లభ్ బాయి పటేల్, ఆచార్య కృపలానీ ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ పార్టీ, మహమ్మద్ అలీ జిన్నా, లియాఖత్ అలీ ఖాన్, అబ్దుల్ రబ్ నిష్తార్ ప్రాతినిధ్యంలోని ముస్లిం లీగ్, సిక్కుల ప్రతినిధిగా సర్దార్ బల్దేవ్ సింగ్లతో గవర్నర్ జన రల్ ఆఫ్ ఇండియా లార్డ్ మౌంట్ బాటన్ ఒప్పందానికి వచ్చాక, భారత స్వాతంత్ర్య అనుకూలుడైన బ్రిటిష్ ప్రధాన మంత్రి క్లెమెంట్ అట్లీ ప్రభుత్వం, భారత గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్ బాటన్ కలిసి చట్టాన్ని తయారు చేశారు. అధికార బదిలీ కోసం సంప్రదింపులు చేసేందుకు వచ్చిన క్యాబి నెట్ మిషన్ సమైక్య భారత సమాఖ్య ప్రతిపాదన (మే 16 ప్రతిపాదన)కు కాంగ్రెస్, ముస్లింలీగ్ ల ఆమోదం లభించింది. కానీ కేబినెట్ మిషన్ సభ్యుడు క్రిప్స్ ఎవరికి అనుకూలమైన నిర్వచనం వారికి చెప్తూ ఆమోదం పొందడంతో వారు వెళ్ళగానే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవహర్ లాల్ నెహ్రూ ప్రసింగిస్తూ, దాన్ని పూర్తిగా తిరస్కరిం చాడు. దాంతో ఆగ్రహించిన ముస్లిం లీగ్ నాయ కుడు జిన్నా ప్రత్యక్ష కార్యాచరణకు పిలుపుతో హింసాత్మకమైన మలుపుతో కాంగ్రెస్, బ్రిటిషు ప్రభుత్వాలపై ఒత్తిడి వచ్చింది. ఈ నేపథ్యంలో దేశాన్ని సమాఖ్యగా ఉంచే మే 16 ప్రతిపాదన, పూర్తి బెంగాల్, పూర్తి పంజాబ్ లతో పాకిస్తాన్ విభజించి ఏర్పరిచే జూన్ 16 ప్రతిపాదనకు మధ్యగా మరో ప్రణాళికను ముందు సివిల్ సర్వెంట్ వి.కె.మీనన్ తయారు చేశారు. దీని ప్రకారం బ్రిటిషు ఇండియా... భారత దేశం, పాకిస్తాన్లుగా విభజన అవుతుంది. అలాగే బెంగాల్, పంజాబ్ ప్రావిన్సులు కూడా విభజితమై, ముస్లింలు ఎక్కు వగా ఉన్న ప్రాంతాలు పాకిస్తాను, హిందువుల సంఖ్యాధిక్యత ఉన్న ప్రాంతాలు భారతదేశానికి లభిస్తాయి. ఇది మౌంట్ బాటన్ ప్రణాళికగా పేరొందింది. బ్రిటిష్ ప్రధాన మంత్రి క్లెమెంట్ అట్లీ 1947 ఫిబ్రవరి 20న చేసిన ప్రకటన ప్రకారం బ్రిటిషు ప్రభుత్వం బ్రిటిషు ఇండియాకు పూర్తి స్వంత ప్రభు త్వాన్ని కనీసం 1948 జూన్ నాటికి మంజూరు చేస్తుంది. తుది (అధికార) బదిలీ తేదీ నిర్ణయించిన తర్వాత సంస్థానాల భవితవ్యం నిర్ణయమవు తుంది. ప్రధానంగా లార్డ్ మౌంట్ బాటన్ ప్రణాళికగా పేరొందిన బ్రిటిషు ప్రభుత్వం 1947 జూన్ 3న ప్రతిపాదించిన ప్రణాళికలో గల అంశాలు భారత విభజనకు సూత్రాన్ని బ్రిటిషు ప్రభుత్వం అంగీకరించింది. వారసులుగా వచ్చే ప్రభుత్వాలకు డొమినియన్ స్థాయి ఇవ్వ బడుతుంది. బ్రిటిషు కామన్వెల్త్ నుంచి ఎప్పుడైనా తప్పుకునేందుకు షర తులులేని హక్కు ఉంటుంది. అలా భారత స్వాతంత్ర్య చట్టం 1947 అన్నది జూన్ 3 ప్రణాళికకు అమలు వంటిది. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ ఇండియాను భారత దేశం, పాకిస్తాన్ అనే రెండు కొత్త దేశాలుగా విభ జించడంబీ బెంగాల్, పంజాబ్ ప్రావిన్సుల విభ జించి, రెండు కొత్త దేశాలకు పంపకం చెయ్యడంబీ రెండు కొత్త దేశాలలో గవర్నర్ జనరల్ కార్యాల యాన్ని బ్రిటన్ రాచరికపు ప్రతినిధిగా ఏర్పాటు చేయడంబీ రెండు కొత్త దేశాల రాజ్యాంగ సభలకు పూర్తి శాసనాధికారాన్ని ఇవ్వడంబీ 1947 ఆగస్టు 15 న సంస్థానాలపై బ్రిటిష్ అధికారాన్ని ముగిం చడం. స్వతంత్రంగా ఉండడానికి గాని, ఏదో ఒక దేశంలో చేరడానికి గాని వాటికి ఉన్న హక్కును గుర్తించడంబీ బ్రిటిషు చక్రవర్తి ‘భారత చక్రవర్తి’ అనే పేరును వాడడాన్ని రద్దు చేయడం (కింగ్ జార్జ్ %ఎ×% రాజు 1948 జూన్ 22 న రాజ ప్రకటన ద్వారా దీన్ని అమలు చేశాడు). సాయుధ దళాల విభజనతో సహా ఉమ్మడి ఆస్తిని రెండు కొత్త దేశాల మధ్య పంపకానికి ఈ చట్టం ఏర్పాటు చేసింది. ఈ చట్టం ప్రకారం భారతదేశం, పాకిస్తాన్. రెండు కొత్త డొమినియన్లు భారత సామ్రాజ్యం నుండి. ఉద్భవిస్తాయి. 1947 ఆగస్టు 15 ను విభజన తేదీగా నిర్ణయించారు. కొత్త రాజ్యాంగాన్ని రూపొందించే లోపు, కొత్త రాజ్యాలను, దాని ప్రావిన్సులనూ భారత ప్రభుత్వ చట్టం 1935కు లోబడి కొత్త డొమినియన్ల ఏర్పాటు ఫలితంగా...హిస్ మెజెస్టీ ప్రభుత్వం కొత్త డొమినియన్లపై అన్ని బాధ్య తలను కోల్పోయింది. భారతీయ రాష్ట్రాలపై హిజ్ మెజెస్టీ ప్రభుత్వం అధికారం ముగిసింది. ఈ చట్టం ఆమోదించే టప్పుడు అమలులో ఉన్న భారతీయ రాష్ట్రాలు, గిరిజన ప్రాంతాలతో ఉన్న అన్ని ఒప్పం దాలూ, ఒడంబడికలూ ముగిశాయి. బ్రిటిష్ క్రౌన్ బిరుదుల నుండి ‘భారత చక్రవర్తి’ అనే బిరుదు తొలగించబడింది. సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ఫర్ ఇండియా కార్యాలయం రద్దు అయింది. 1947 జూన్ 4 న, మౌంట్ బాటెన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. తద్వారా దేశంలోని 563 కు పైగా ఉన్న భారతీయ సంస్థానాలకు, బ్రిటన్కు మధ్య ఉన్న ఒప్పందం సంబంధాలు ముగిసి పోతాయని, 1947 ఆగస్టు 15న బ్రిటిష్ అధికారం ముగుస్తుందని, క్రొత్త డొమినియన్లలో ఏదో ఒకదానిలో చేరడానికి, లేదా స్వతంత్రంగా ఉండడానికి వారికి స్వేచ్ఛ ఉంటుందని వివరిం చారు. చివరి వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటన్ భారత గవర్నర్ జనరల్గా కొనసాగాలని భారత నాయకులు కోరారు. జవహర్లాల్ నెహ్రూ భారత ప్రధాని, సర్దార్ వల్లభాయ్ పటేల్ హోంమంత్రి అయ్యారు. ఆగస్టు 15 నాటికి 560కి పైగా రాచ రిక రాష్ట్రాలు భారత దేశానికి చేరాయి. తర్వాత జమ్మూ కశ్మీర్ 1947 అక్టోబరు 26 న, హైదరా బాద్ రాజ్యం భారత ప్రభుత్వ 1948 సెప్టెంబరు 13 న సైనిక చర్య జోక్యం ద్వారా సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనం అయింది.

# సామాజిక సంస్కర్త గోపరాజు లవణం



జి. లవణం లేదా లవణంగా సుపరిచితులు అయిన గోపరాజు రామచంద్ర లవణం (10 అక్టోబర్ 1930 – 14 ఆగష్టు 2015)... గోరా గా ప్రసిద్ధి చెందిన గోపరాజు రామచంద్ర రావుకు లవణం పెద్ద కుమారుడు. ఉప్పు సత్యాగ్రహం సాగుతున్న కాలంలో పుట్టిన ఆయనకు లవణం అని పేరు పెట్టారు. తొమ్మిది మంది సంతానం కాగా, గోరా తన కుమారులకు వారు పుట్టినప్పటి ప్రపంచ, దేశ పరిస్థితులకు అద్దం పడుతూ విలక్షణమైన పేర్లు పెట్టాడు. ఉప్పు సత్యాగ్రహం సాగుతున్న కాలంలో పుట్టిన కుమారునికి లవణం అని, భారతీయులు ఛట్ట సభల్లో నిలిచి గెలిచిన కాలంలో పుట్టిన కొడుక్కు విజయం: అని, రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో పుట్టిన కుమారులకు సమరం, నియంత అని, తొమ్మిదవ సంతానానికి నవ్ అని పేర్లు పెట్టారు. గాంధీ ఇర్విన్ ఒడంబడిక సందర్భంలో పుట్టిన అమ్మాయికి మైత్రి అని, మరో కుమార్తె పేరు మనోరమ అని పెట్టారు. లవణం తండ్రి బాటలో నడిచాడు. లవణం భారతీయ సామాజిక సంస్కర్త. గాంధేయవాది, హేతువాది. ఆయన భారతీయ సమాజంలోని అంటరానితనాన్ని తొలగించడానికి పని చేశాడు. ఆయన నాస్తికుడు. ఆయన సతీమణి హేమలత లవణంతో కలిసి సంస్కార్ సంస్థను స్థాపించారు. నాస్తికమార్గం పత్రికల సంపాదకుడుగా పని చేసాడు. లవణం చిన్నతనం లోనే స్వాతంత్ర్యోద్య మంలో పాల్గొన్నాడు. 1973లో విజయవాడ హేతువాద సంఘ అధ్యక్షుడిగా నియమితుడు అయినాడు. అస్పృశ్యతా నిర్మూలన కుల నిర్మూలన కోసం కృషిచేశాడు. నవయుగ కవి చక్రవర్తి, పద్మ విభూషణ్ గుర్రం జాషువా యొక్క కుమార్తె హేమలతను మహాత్మా గాంధీ ఆశ్రమంలో వివాహం చేసుకున్నాడు. గాంధేయ విలువలకు కట్టుబడి సామాజిక అభ్యున్నతికి అంకితమై పని చేశాడు. మహాత్మాగాంధీ వ్యక్తిత్వం, వినోబా భావేల ప్రభావంతో, నిరాడంబరంగా ఎలా జీవించాలో వారి నుంచే నేర్చుకున్నాడు. సామాజిక జాగృతికి అనేక విధాల కృషి చేస్తున్న లవణం హేతువాదం, నాస్తిక వాదంపై అనేక గ్రంథాలు రచించాడు. సంఘం, ది ఎథిస్ట్, నాస్తిక మార్గం పత్రికలు లవణం సంపాదకీయంలో వెలువడ్డాయి. భారత నాస్తిక కేంద్రం డైరెక్టర్ గా వ్యవహరించాడు. సమాజంలో వేళ్లూనుకున్న మూఢ విశ్వాసాలు, మత మౌఢ్యానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలను నడిపాడు. హేమలత, లవణం దంపతులు గొప్ప సంఘ సంస్కర్తలు. సంస్కార్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, నిజామాబాద్ జిల్లాలో జోగిని వ్యవస్థను రూపుమాపేందుకు కంకణం కట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో ఉంటూ జిల్లాలో ఎన్నో గ్రామాలను దత్తత తీసుకుని, అనేక సంఘసేవా, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. నిజామాబాద్ జిల్లాలో ఉన్న ‘జోగినీ’ దురాచార వ్యవస్థను, ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలను తొలగించి, ప్రజలను చైతన్య పరచి, దురాచారాలను పూర్తిగా నిర్మూలించ గలిగారు. “ప్లాన్ ఇంటర్నేషనల్” వారి ఆర్థిక సాయంతో అనేక గ్రామాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ మార్ని రామకృష్ణారావు సలహా మేరకు అక్బర్ నగర్ గ్రామంలో గ్రామస్థుల సహాయంతో ప్రకృతి ఆశ్రమాన్ని 1997 లో ప్రారంభించడం జరిగింది. అయితే 2006 లో సంస్థతో చేసుకున్న 9 సంవత్సరాల అగ్రిమెంట్ పూర్తి అయిపోవడం వల్ల వచ్చే రోగులు ఇచ్చే ఆదాయంతో ఆశ్రమం నిర్వహించడం కష్టం అయింది. పల్లెటూరు అవడం, మరియు 5,10 కి మించి రోగులు రాకపోవడం వల్ల ఆశ్రమ నిర్వహణ కష్టమయింది. ఆ సమయంలో లవణం దంపతులు, మార్ని రామకృష్ణారావును కలసి మంతెన సత్యనారాయణ రాజుకు ఆ ప్రకృతి ఆశ్రమం ఉచితంగా 33 సంవత్సరాల లీజు అగ్రిమెంటుతో అప్పగించడం జరిగింది. అలా సంస్కార్ ప్రకృతి ఆశ్రమం అతి తక్కువ ఫీజులతో భారత దేశంలో మరెక్కడాలేనంత తక్కువ ధరలలో వైద్యసేవలందింస్తోంది. నాస్తికత్వం – అభివృద్ధి–చరిత్ర 1978, కోవూర్ జీవితం 1980 తదితర రచనలు చేశాడు. నేను నాస్తికుడిని, దేవుని నమ్మను. పూజించను. ఇతరులు ఎంతోమంది నమ్ముతారు. పూజిస్తారు. ఒకరి భావాలు మరొకరికి నచ్చవు. కొందరు నన్ను వ్యతిరేకిస్తారు. ఇంకొందరు ముఖం మీదనే తిడతారు. అయినా నేను వారి పట్ల ద్వేష భావం పెంచుకోను. పోట్లాటకు, వాదనలకు దిగను నేను స్వతహాగా హాస్య ప్రియుడిని, ఎప్పుడూ సరదాగా ఉండాలనుకునే మనస్తత్వం నాది అని తరుచూ చెపుతుండే వాడు. 1991లో అంతర్జాతీయ నాస్తికత్వాన్ని 1980 నుండి 1990 వరకు ప్రోత్సహించి నందుకు లాస్ ఏంజిల్స్ లోని నాస్తికుల యునైటెడ్ నుండి నాస్తికుడు అవార్డు, 2009లో డీనోటిఫైడ్ తెగల సభ్యులకు పునరావాసం మరియు ఉపాధి అవకాశాలను అందించి నందుకు జమ్నాలాల్ బజాజ్ అవార్డు, 2011లో ప్రపంచ శాంతికి మరియు మానవత్వానికి సేవ చేసినందుకు వైష్ణవ సెంటర్ ఫర్ ఎన్లైట్మెంట్తో అనుబంధంగా ఉన్న ఇంటర్నేషనల్ సర్వీస్ సొసైటీ నుండి లైఫ్‌ఎమ్ అచీవ్ మెంట్ అవార్డు, 2015లో మానవ హక్కులు మరియు సామాజిక సంస్కరణలను ప్రోత్సహించడానికి ఆయన చేసిన కృషికి హైదరాబాద్ లోని ప్రోబ్ రిసోర్స్ సెంటర్ ఫర్ జర్నలిస్ట్ నుండి అంతర్జాతీయ హ్యూమనిస్ట్ అవార్డు తదితరాలు ఆయనకు లభించాయి. కొంత కాలం ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతూ, 2015, ఆగష్టు 14న విజయవాడలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

**- ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ 2025 జాబితాలో చోటు**



**అగ్నిధార న్యూస్ మంథని :** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది.అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ తాజాగా ప్రకటించిన ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ 2025 జాబితాలో ఆయనకు చోటు లభించింది.తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహమిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించారు.విధాన రూపకర్తల విభాగంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, పీయూష్ గోయల్, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఇండియా ఏఐ మిషన్ సలహాదారు ఆకృత్ వైష్, ఇండియా ఏఐ మిషన్ సీఈవో, ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, ఎన్ పీసీఐ సీఈవో దిలీప్ అస్బే, నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్, నాస్కామ్ మాజీ అధ్యక్షులు దేబజాని ఘోష్ తదితర ప్రముఖులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు.

**ఏఐ రంగంలో రోల్ మోడల్ గా తెలంగాణ :**

మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏఐ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ మారిందని, అందుకే ఆయనను ఈ జాబితాలో చేర్చినట్లు అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ నిర్వాహకులు ప్రకటించారు.బాధ్యతాయుతమైన ఏఐ అమలు కోసం సమగ్ర ఏఐ ఆధారిత తెలంగాణ స్ట్రాటజీ అండ్ రోడ్ మ్యాప్ ను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించారు.గుడ్ గవర్నెన్స్, నూతన ఆవిష్కరణలు, సురక్షితమైన డేటా షేరింగ్ను ప్రోత్సహించేలా దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్ ను ప్రారంభించేందుకు చొరవ చూపారు అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కొనియాడారు.'గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహణలోనూ మంత్రి శ్రీధర్ బాబు కీలకంగా వ్యవహరించారు.తెలంగాణలో ఏఐ ఎకో సిస్టమ్ ను మరింత బలోపేతం చేసేలా 2025-26లో 100 గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు.ఆర్ అండ్ డీ, నూతన ఆవిష్కరణలు, అత్యంత నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేయాలనే సంకల్పంతో ఏర్పాటు కానున్న ఏఐ యూనివర్సిటీ విషయంలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారు' అని ప్రశంసించారు.ఏఐ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా మంత్రి శ్రీధర్ బాబుకు దక్కిన ఈ గుర్తింపు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహంతోనే ఈ గుర్తింపు :**
**- మంత్రి శ్రీధర్ బాబు**

ఇది నా ఒక్కడికి లభించిన గుర్తింపు కాదు.యావత్తు తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం.సమ్మిళిత వృద్ధి, మెరుగైన జీవితాలను అందించేందుకు ఏఐని వినియోగించాలన్న మా ప్రభుత్వ సుదూర దృష్టికి ఈ గుర్తింపు నిదర్శనం. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతోనే నాకు ఈ జాబితాలో చోటు దక్కింది.ఆయన నాయకత్వంలో తెలంగాణను ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తీర్చిదిద్దేలా పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళు తున్నాం.నూతన ఆవిష్కరణలకు సమానత్వాన్ని జోడించి,సాంకేతిక పురోగతి ఫలితాలు రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందేలా కృషి చేస్తున్నాం.

## కానిస్టేబుల్ ని అభినందించిన డీసీపీ



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలానికి చెందిన కానిస్టేబుల్ శివకుమార్ ను పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ ప్రత్యేకంగా అభినందించారు.మంథని పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న శివకుమార్ పలు కేసు విషయాల్లో చురుగ్గా పనిచేశారు.ఈ క్రమంలో ఇటీవల బసంత్ నగర్ లో జరిగిన ఓ చోరీ కేసును చాకచక్యంగా ఛేదించాడు.వరుసగా రెండు దొంగతనాలు జరగగా సంబంధించిన దొంగలను పట్టుకోవడంతో పాటు సుమారు 5 తులాల బంగారం, వెండి ఆభరణాలు రికవరీ చేయించారు.అంకితభావంతో పనిచేసిన కానిస్టేబుల్ ని డీసీపీ, పెద్దపెల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై స్వామి చేతుల మీదుగా క్యాష్ రివార్డ్ అందజేశారు.

## యూరియా అమ్మకాలు అధిక ధరలకి అమ్మితే కఠిన చర్యలు

- లింక్స్ తో అమ్మబడినట్లు తెలిస్తే కఠిన చర్యలు, షోకాస్ లు
- మండలంలోని ప్రతి షాప్ లో అందుబాటులో యూరియా
- పలు ఫర్టిలైజర్ షాప్ ల తనిఖీలు
- ఏడీఏ ఎన్.అంజని



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలంలో బుధ వారం వరకు 120.148 ఎంటి యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ సహాయ సంచాలకు ఎన్.అంజని పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు మంథని మండలానికి 2258.68 ఎంటి యూరియా నిల్వలు వచ్చాయని ఇంకా మండలానికి సప్లై ఉందని తెలిపారు.అలాగే మంథని మండలంలో ప్రతి షాపులో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందొద్దని తెలిపారు. అలాగే రైతులు కూడా ముందస్తు యూరియా కొనుగోలు చేసి నిలువలు చేసుకోరాదని అన్నారు. దీనివలన నష్టమే ఉందని, నిలువ ఉంచిన యూరియా ఆవిరైపోతుందని అది పంటకి పనికిరాదని సూచించారు. డీలర్స్ కి కూడా లింక్స్ కి యూరియా అమ్మవద్దని ఒకవేళ అమ్మాల్సి వచ్చిన నానో యూరియానే ఇవ్వాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులని కాదని ఇష్టం వచ్చినట్టు యూరియా అమ్మకాలు అధిక ధరలకి అమ్మిన, లింక్స్ తో అమ్మబడిన కఠిన చర్యలు తీసుకుంటామని శోకాస్ ఇవ్వబడతాయని ఆదేశించారు.మంథనిలో సొసైటీ, రాజరాజేశ్వర,తిరుమల ఫర్టిలైజర్స్, వెంకటేశ్వర ఫర్టిలైజర్, పవన్ సాయి ఫర్టిలైజర్స్ తనిఖీ చేసి అనంతరం డీలర్స్ కి లింకు లేకుండా ఇవ్వాలని ఏడీఏ ఎన్.అంజని ఆదేశించారు.

## మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యానికి నష్టం కలిగిస్తుంది

**- ఆర్జీ-3 జి.యం**



**అగ్నిధార న్యూస్ రామగిరి :** మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికి నష్టం కలిగిస్తుందని రామగుండం - 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. బుధవారం "యాంటీ డ్రగ్స్ డే" మాదకద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జియం కార్యాలయం నందు అధికారులు, ఉద్యోగులతో కలిసి మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేశారు.

**ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ....**

మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికి, కుటుంబ సమైక్యతకు అపార నష్టం కలిగిస్తుందని యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యమైన జీవితాన్ని గడపాలని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కొనసాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, రవికుమార్, అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.వెంకటరమణ, ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాదరావు, ఐఇ డీజీయం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం, ఏరియా సర్వే అధికారి జనార్ధన రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, పర్చేజ్ అధికారి ఇ.నాగేశ్వర రావు తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుదాం

**తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదాం**
**మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం**
**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుదాం అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. బుధవారం నాషా ముక్త్ భారత్ అభియాన్-2025 లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్ (%చీవీదీూ%)ను అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నేడు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా సరఫరా సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి పీడియాట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి మన ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగపడుతుంది అన్నారు.

**సీపీ పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ**

నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏవో శ్రీనివాస్, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, సిసిఆర్ బీ ఇన్స్పెక్టర్ సతీష్, పిసిఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్, ఆర్ ఐ లు శ్రీనివాస్ వామనమూర్తి, సిపిఓ సూపరిండెంట్ లు ఇంద్రసేనారెడ్డి సందీప్, సంధ్య, వివిధ విభాగాలకు చెందిన ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### పెద్దపల్లి మహిళ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ రవళి



**అగ్నిధారన్యూస్,( పెద్దపల్లి):** మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పెద్దపల్లి ఎస్ ఐ రవళి అన్నారు. బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్యర్యంలో పెద్దపల్లి మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీలో మత్తు వదలరా సోదర వ్యసనాలకు లోను కాకు అనే నినాదంతో సోదర బంధం రాఖీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎస్ ఐ రవళి హాజరై సంబంధిత పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ బి. స్వర్ణలత మాట్లాడుతూ నేటి యువత తమ వంతు బాధ్యతగా డ్రగ్స్ రహిత సమాజాన్ని కొరకు కృషి చేయాలని సూచించారు. కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల ఐసీపీస్ వెంకటస్వామి, శ్యామల మహిళ ల హక్కులు, అంగన్వాడీ సేవలు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, సఖి సేవలు, టోల్ ఫ్రీ నెంబర్స్, ఉన్నత విద్యా, లింగ వివక్షత, ఫోక్స చట్టం, బాల సదనం సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, పోలీసు సిబ్బంది, డి-అడిక్షన్ సిబ్బంది, ఐసిపిఎస్ సిబ్బంది మరియు 300కి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషి తో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

**- ఆర్జీ-3 జి.యం**



**అగ్నిధార న్యూస్ రామగిరి :** నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం లో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో, భద్రతతో విధులు నిర్వహించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా బుధవారం రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గని లో నిర్వహించిన కార్యమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లడుతూ...నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించ డంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ, ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు.ఇట్టి అవగాహన సమావేశాలను మూడు బదిలీ(షిఫ్ట్) లలో గల ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, ఫైనాన్స్ ఆఫీసర్ విక్రమ్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని సహించేది లేదు

**సర్కులర్ల అమలకు అడ్డుపడుతున్న ఐ ఎన్ టి యు సి**
**ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు సీతారామయ్య,రాజ్ కుమార్**


**అగ్నిధార న్యూస్,(రామగుండం):** సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందని యాజమాన్యం రాజకీయ జోక్యాన్ని అరికట్టకుంటె సహించేది లేదని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజ్ కుమార్ తెలిపారు.బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ యూనియన్ సెంట్రల్ ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమం,హక్కుల సాధన కోసం గుర్తింపు సంఘం ఒక వైపు కృషి చేస్తుంటే,రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెందిన సొమ్మును ఇష్టానుసారంగా వాడుకుంటూ దారాదత్తం చేస్తుందని మండిపడ్డారు.గత ప్రభుత్వం రాజకీయ జోక్యం వల్ల సింగరేణికి రూ.19వేల కోట్ల పడ్డదని,ఆ బకాయి చెల్లించాలని ఏఐటియుసి అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు.2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి బకాయిలు బిఆర్ఎస్ ప్రభుత్వం వాడుకొని దుర్వినియోగం చేసిందని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీత రాజకీయ జోక్యం చేసుకుంటుందని,దీంతో సింగరేణికి బొగ్గు,విద్యుత్తు వాడుకొని దాదాపు రూ.34 వేల కోట్ల బకాయి పడ్డదన్నారు.సింగరేణి బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తూ సింగరేణికి తీరని నష్టం చేస్తుందని విమర్శించారు.సింగరేణిలో గుర్తింపు సంఘం గా గెలిచిన ఏఐటియుసి సమస్యల పరిష్కారం లో వైఫల్యం చెందిందని ఆరోపిస్తున్న ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయుసి సింగరేణికి రావాల్సిన రూ.వేల కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎందుకు ఇప్పించడం లేదని వారు ప్రశ్నించారు.ఐదు సంవత్సరాలుగా సింగరేణి లో జరగని స్ట్రక్చర్ సమావేశాలను గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రెండు సార్లు స్ట్రక్చర్ సమావేశాలు జరిగాయని,అందులో కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని,వాటిని అమలు కోసం సర్క్యులర్ లు జారీ చేయకుండా యాజమాన్యం తో ఐఎన్టీయుసి కుమ్మక్కై అడ్డుకుంటూ తమ యూనియన్ ను బద్నాం చేస్తుందని వారు ఆగ్రహ వ్యక్తం చేశారు.సింగరేణి యాజమాన్యం ఇప్పటికేనా స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన సమస్యలపై వెంటనే సర్క్యులర్ లు జారీ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు మిర్యాల రంగయ్య,ఎల్ ప్రకాష్, వై.వి.రావు,మడ్డి ఎల్లా గౌడ్,ముస్కె సమ్మయ్య,వీరభద్రం పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో ప్రతి మహిళా భాగస్వాములాలు కావాలి

**రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్ . రాజ్ ఠాకూర్**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** వన మహోత్సవంలో ప్రతి మహిళా భాగస్వాములాలు కావాలని రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్ . రాజ్ ఠాకూర్ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధ వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా స్వశక్తి మహిళలతో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకానికి కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్న నేపధ్యంలో వాటిని నాటడం సంరక్షణా పనులను కూడా మహిళా సంఘాలకే అప్పగిస్తే అవినీతికి తావు లేకుండా ఉంటుందని అన్నారు. మహిళలు తమ కుటుంబ సభ్యుల పేర్లపై మొక్కలు నాటి సంరక్షిస్తే పర్యావరణానికి మేలు చేసినవారవుతారని అన్నారు. స్వశక్తి మహిళలను వివిధ వ్యాపారాలలో భాగస్వాములను చేసి కోటీశ్వరులను చేయాలని తమ ప్రభుత్వం కంకణం కట్టుకొని అనేక ప్రోత్సాహకాలు అందజేస్తుందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలను చైతన్య పరిచి వారికి సబ్సిడీ రుణాలు ఇప్పించి ఆర్ టి సి బస్సులు సోలార్ ప్లాంట్లు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించడం జరుగుతున్నదని అన్నారు. రామగుండం లోనూ త్వరలో ఈ తరహా యూనిట్లు ప్రారంభం కానున్నాయని అన్నారు. అంతర్గాంలో మహిళల ఉపాధి కోసమే రూ 2.00 కోట్ల అంచనా వ్యయంతో ఒక ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనపై ఆశక్తి ఉన్న స్వశక్తి మహిళలు ముందుకు రావాలని అన్నారు. రామగుండం నగరంలో అనేక అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో తవ్వకాలతో కొంచెం ఇబ్బందులు ఎదురవుతే సర్దుకొని సహకరించాలని అన్నారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. మహిళలను తమ ప్రభుత్వం మహా లక్ష్మీగా గౌరవిస్తూ ఆర్ టి సి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నదని అన్నారు. ఒక్క గోదావరిఖని ఆర్ టి సి డిపో బస్సుల్లోనే ఏడాదిలో 3.5 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని అన్నారు. ఇందిరా నగర్ ఇందిరమ్మ కాలనీ పి కె రామయ్య క్యాంప్ తదితర అన్ని మురికివాడల్లో సకల వసతులు కల్పించి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో సప్తగిరి కాలనీ ముంపు కు గురి కాకుండా వరద కాలువ నిర్మించడం తో భవనాల నిర్మాణం పెరిగి అందమైన కాలనీగా రూపుదిద్దుకుంటున్నదని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందజేయడం జరిగిందని అన్నారు. రూ 10 .00 కోట్ల అంచనా వ్యయంతో డబల్ బెడ్ రూమ్ కాలనీలో మౌళిక వసతులు కల్పించడం జరుగుతున్నదని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా ఈ ఏడాది రామగుండం నగర పాలక సంస్థకు 4, 80, 000 మొక్కలు నాటాలని లక్ష్యం విధించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 1, 92,000 మొక్కలు ఇంటింటికీ పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ నిర్వహిస్తున్న నర్సరీ లతో పాటు యాభయ్ వేల మొక్కలు హెచ్ ఎం డి ఎ నర్సరీ ల నుండి తెప్పించడం జరిగిందని అన్నారు. గృహస్థులకు నచ్చిన మొక్కలను ఇవ్వడంతో పాటు మెప్మా ఆర్ పి లు రిజిస్టర్ లో నమోదు చేసుకొని మొక్క పెరుగుతున్న తీరును కూడా రికార్డు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ వన మహోత్సవం డి ఇ ఇ షాభాజ్ ఎ ఇ తేజస్విని జూనియర్ అసిస్టెంట్ సాయి మెప్మా టి ఎం సి మౌనిక తో పాటు తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి బొంతల రాజేష్ ముస్తాఫా ఆర్ పి లు స్వశక్తి మహిళలు పాల్గొన్నారు. అనంతరం మల్కాపూర్ శివారు లోని డంపింగ్ యార్డ్ లో పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు రూ 83.00 లక్షల అంచనా వ్యయంతో డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్, కంపోస్ట్ షెడ్ నిర్మాణ పనులకు శిలా ఫలకం ఆవిష్కరించి రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) కమిషనర్ (ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ , రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి నగర పాలక సంస్థ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ శివానంద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి బొంతల రాజేష్ ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో పట్టణ ప్రజలు పాడి పంటలతో చల్లంగా ఉండాలి





**అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల కార్యక్రమాలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ పోచమ్మ అమ్మ వారి ఆశీర్వాదంతో కల్వకుర్తి పట్టణ ప్రజలు పాడి పంటలతో చల్లంగా ఉండాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భావాండ్ల మధు, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి నరసింహ, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, మాజీ కౌన్సిలర్లు నూనె యాదమ్మ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మకొండ రాజు, తాళ్ల సురేష్ గౌడ్, రవి, నల్లవారి పల్లి వంశీ ,అల్లుడు కృష్ణ, కేశవులు, వాహేద్, ఖాదర్, గుండియా నాయక్, యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు ప్రజాస్వామ్యానికి గట్టి బలప్రదానం

**నందిమల్ల అశోక్**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** గవర్నర్ వ్యవస్థ రాజ్యాంగానికి అనుగుణంగా బాధ్యతలు నిర్వహించాల్సిన అవసరాన్ని సుప్రీం కోర్టు మరోసారి స్పష్టంచేసిందని బి.ఆర్.ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ పేర్కొన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నామినేట్ చేసిన దాసోజు శ్రావణ్, సత్యనారాయణ అభ్యర్థిత్వాలను తిరస్కరించి అధికార దుర్వినియోగానికి పాల్పడిన బీజేపీ గవర్నర్ తమిళసైను కోర్టు తప్పుబట్టిందని, తదుపరి తీర్పు వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోరాదని ఆదేశించినట్లు గుర్తుచేశారు.అయితే అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ కోదండరాం, అలీఖాన్‌లను నామినేట్ చేయడం తగదని, వారి సభ్యత్వాన్ని సుప్రీం కోర్టు రద్దు చేయడం ప్రస్తుత ప్రభుత్వానికి "చెంపపెట్టు" లాంటిదని ఆయన అన్నారు. గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వంపై పదవుల కోసం దుష్ప్రచారం చేసిన కోదండరాంలకు తగిన శాస్తి జరిగిందని వ్యాఖ్యానించారు.ఈ తీర్పుతో ఎంతటి పెద్దలు అయినా న్యాయస్థానం ముందు తలవంచక తప్పదని, త్వరలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కూడా ఇలాంటి తీర్పు రావడం ఖాయమని అశోక్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆంజనేయులు సిపిఎం సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, ఏపీ. మల్లయ్య, పరుశురాములు అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ ఏడవ వార్డు ,ఎనిమిదో వార్డులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి పర్యటించిన సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమంలో సక్రమంగా సర్వే జరగలేదని అన్నారు.దొడ్డి లక్ష్మమ్మ కు 50,60 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ ఇంటి స్థలం వారి పూర్వీకులకు అత్తమామలకు వస్తే ఆ స్థలంలో రేకుల ఇల్లు శిథిలావస్థకు చేరుకున్నదని ఆమె భర్త చనిపోయారని అదేవిధంగా ఆమె కూతురు భర్త కూడా చనిపోయారని ఆమె కూతురు పిల్లలను లక్ష్మమ్మ కొడుకు మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తూ కుటుంబాన్ని నడుపుతున్నాడని ఇల్లు కట్టుకోవడానికి ఇంద్రమ్మ ఇల్లు సాంక్షన్ కాలేదని అదేవిధంగా గద్ద భారతమ్మకు రెండు రూముల రేకుల ఇల్లు ఖాళీ స్థలం ఉన్నదని ఆమెకు ఇద్దరు కుమారులు ఒక కూతురు భర్త, పెళ్లీడుకొచ్చిన పిల్లలతో పెద్ద కుటుంబం ఇల్లు కట్టుకుందామంటే ఆమె ప్రభుత్వ ఉద్యోగి అని ఆన్లైన్లో చూపిస్తున్నదని అధికారులు చెప్పటం జరిగిందని ఇంకా పట్టణంలో చాలామంది ఇల్లు లేని పేదలు ఇంటి స్థలం ఉండి కట్టుకోవడానికి సిద్ధంగా ఉన్న వారందరికీ ఇంటి నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ చేయాలని అందుకని సమగ్ర విచారణ జరిపి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగన్, చంద్రయ్య కాలనీవాసులు ఉన్నారు.

## హెూమ్ కంపోస్టింగ్ అంశాలపై వ్యాస రచన పోటీలు

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో బుధవారం సప్తగిరి కాలనీ లోని మహాత్మా జ్యోతిబా పూలే పాటశాల ( బాలురు ) విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధం తడి చెత్త –పొడి చెత్త – హానికర చెత్త వేరు చేయడం హెూమ్ కంపోస్టింగ్ అంశాలపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా ఆగస్టు 15 న నగర పాలక సంస్థ కార్యాలయంలో బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా కళాశాల ప్రిన్సిపల్ శిరీష వార్డు అధికారి అనూష ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ప్రజలకు పోలీసుల ముఖ్య సూచన




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** భారీ వర్షాల కారణంగా కల్వకుర్తి పోలీసు వారు ప్రజలకు రైతులకు చేయు ముఖ్య సూచన ఏమనగా... రానున్న రెండు మూడు రోజుల్లో మన ప్రాంతానికి విస్తారంగా వర్షాలు పడుతున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీని ప్రజలందరూ దృష్టిలో పెట్టుకొని అవసరం ఉంటే మాత్రమే ఇంటి నుంచి బయటకు రావాలి కరెంటు స్తంభాలు పక్కన ఉన్న తీగలను ఐరన్ తీగలు పొరపాటున కూడా ముట్టు కోవద్దు, ఎవరైనా పాత ఇంట్లో నివసిస్తుంటే ఆ ఇండ్లను తక్షణమే ఖాళీ చేయాలి. వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నందున లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ప్రాంతాన్ని ఖాళీ చేసి సురక్షిత ప్రదేశానికి వచ్చి ఉండాలి. అనవసరంగా వాగులు దాటవద్దు ఎక్కడైనా రోడ్ల మీదికి నాళాలు పొంగి ప్రవహిస్తుంటే దాని పైనుండి ఎవరు దాటవద్దు.అని ఎస్ఐ మాధవరెడ్డి అన్నారు.అత్యవసరమైతే కల్వకుర్తి పోలీసు వారి ప్రత్యేక బృందాలు 24 గంటలు అందుబాటులో ఉంటారు. కావున కల్వకుర్తి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరు సమాచారం ఇవ్వవలసిన ఫోన్ నెంబర్లు కల్వకుర్తి ఎస్ ఐ 8712657752 సి ఐ 8712657751 సంప్రదించగలరు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో తలకొండ పల్లి మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.విద్యుత్ తీగలు, స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లను తాకవద్దన్నారు. రోడ్లపై వెళ్లేటప్పుడు మ్యాన్ హెూల్స్, డ్రైనేజీలను గమనించలన్నారు.వర్షం పడేటప్పుడు చెట్ల కింద నిలబడడం, కూర్చోవడం చేయవద్దు. ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్ళ వద్దని, కూలిపోయే స్థితిలోని పాత గోడలు, ఇండ్లలో ఉండవద్దన్నారు.అనుకొని సంఘటనలు జరిగితే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వండి అని అన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్ల వైద్యా ధికారులు



**అగ్ని ధార న్యూస్ (నాగర్ కర్నూలు)** నాగర్ కర్నూలు మండలం పెద్దముద్దునూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రికార్డులను పరిశీలించి హాజరు పట్టికను తనిఖీ చేశారు.ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ నీ విమర్శించే హక్కు బీజేపీ నాయకులకు లేదు

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి బిజెపి పార్టీ నాయకులు కొంతమంది పనిగట్టుకుని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడాన్ని ఖండించిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పైన విమర్శలు చేశారు. దీనిని ఖండిస్తూ బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిజెపి నాయకులు ఎన్నడు ప్రజా సమస్యలపై పోరాడిన దాఖలాలు లేవు కానీ, ప్రజల కోసం నిరంతరం శ్రమించే బృంగి ఆనంద్ కుమార్ ని విమర్శించే స్థాయి మీకు ఉందా అని ప్రశ్నించారు. బిజెపి పార్టీ నాయకులు చావు బతుకుల మధ్యలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆదుకున్న వారిపైన మీరు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. కల్వకుర్తి పట్టణ ప్రజలు గుర్తుపట్టని వ్యక్తి బిజెపి పార్టీలో చైర్మన్ అభ్యర్థిని చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు. ప్రజల సమస్యలు ఏనాడైనా పట్టించుకున్నావా, వార్డు మెంబర్ కూడా కానీ నువ్వు ఆనంద్ కుమార్ ని విమర్శిస్తారా, వచ్చే ఎన్నికలలో మీరు ఎక్కడ పోటీ చేస్తారో చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో 7 మంది కౌన్సిలర్లు గెలవడం జరిగిందని, మీకు ఒక సీటు వచ్చిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ను కేటాయించిన విషయం లో పార్టీలకతీతంగా బిజెపి నాయకులకు కూడా చోటు కల్పించామని అలాంటి వ్యక్తి పైన మీరు మాట్లాడే హక్కు లేదని మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్ల కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట అధికార ప్రతినిధి పుస్తకాల రాహుల్, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,చంద్ర కాంత్ రెడ్డి, వర్కల భాస్కర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఎజాస్, గోరేటి శ్రీనివాసులు, మబ్బు రామ రాజు,చిన్న, రవి,చిత్తారి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేష్మ, రెహానా, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి,సోఫి,ఆరిఫ్,దాస్య నాయక్, తదితరులు ఉన్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘ సేవలు అందించాం..!




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** తమ హయాంలో ఏడు కోట్ల 85 లక్షలు పంట రుణాలు మంజూరు ఐదు కోట్ల 90 లక్షలు దీర్ఘకాలిక రుణాల మంజూరు1,56 క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు..సన్న వడ్లకు ఐదు కోట్ల 96లక్షల బోనస్‌లబ్ధి 738 మంది రైతులకు నాలుగు కోట్ల 86 లక్షల రైతు రుణమాఫీ ఈ ఖరీఫ్ సీజన్ లో ఎరువుల కొరత లేకుండా ఇప్పటివరకు ఐదు వేల బస్తాలు రైతులకు అందించాం సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు కృతజ్ఞతలు విలేకరుల సమావేశంలో కమాన్ పూర్ పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు వెల్లడి.. పాల్గొన్న వైస్ చైర్మన్ చిందం తిరుపతి, సహకార సంఘ సీఈఓ తిమ్మరాజు సంతోష్ కుమార్, డైరెక్టర్ గుండేటి శ్రీ మూర్తి

## మొక్కలు పంపిణీ కార్యక్రమం




**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ ఆగష్టు 13** రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్థానిక అదనపు కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ తో కలిసి మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వన మహోత్సవం లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు పచ్చదనం ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడంలో అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపుతో భవిష్యత్ తరాలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ కూడా ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో పచ్చని ప్రదేశాలను విస్తరించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలను నిరోదించడంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి

**జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ**



**జగిత్యాల :** మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటం కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక, సామాజిక కర్తవ్యంగా గుర్తిస్తూ, మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియశిలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు .అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో శశికళా,డీసీఆర్బీ,ఎస్బీ,ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరీఫ్ అలీ ఖాన్, రఫిక్ ఖాన్,ఆర్ఐ లు కిరణ్ కుమార్, సైదులు,ఇతర పోలీసు అధికారులు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వనపర్తి :** రానున్న 3 రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., సూచించారు. ప్రమాద కారణాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పొంగి పొర్లుతున్న వాగులను దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవ లసిందిగా సూచించారు. జిల్లా పోలీసు అధికారులు 24×7 అనుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు చూడటానికి ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఎస్సైలు. ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సందర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించాలని ఎస్పీ అన్నారు. ?

## పలు గ్రామాలకు రాకపోకలు నిలిపివేత




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగిపొర్లుతున్నందున ప్రమాదకరంగా ఉన్న సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని యూసుఫ్ పూర్,కుస్నూర్ గ్రామాలకు వెళ్లే రోడ్లను వరద ఉధృతి తగ్గేవరకు బుధవారం నుండి తాత్కాలికంగా మూసివేసి రాకపోకలను నిలిపివేస్తున్నట్లు ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు, అలాగే భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎవ్వరుకుడా పొంగిపొర్లుతున్న వాగులో నుండి దాటేందుకు ప్రయత్నించి ప్రాణాలమీదకు తెచుకోవద్దని, అలాగే ఎవరుకూడా పాడుబడిన ఇళ్లల్లో,బిల్డింగ్ లలో ఉండకూడదని,కరెంటు స్తంభాలను ముట్టుకోకూడదని, సహాయం కొరకు సంబంధిత పోలీసులకు గాని 87126 61852 లేదా 100 నెంబర్ కు కాల్ చేసి తెలపాలని మరోమారు ప్రజలకు ఎస్సై సూచించారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరా కి అంతరాయం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మండల్ మిషన్ భగీరథ నీటి. సరఫరా అంతరాయం

మహమ్మదాబాద్ మండలంలో ఉన్న కంచన్పల్లి రోడ్ , రోడ్డు పనుల్లో భాగంగా 180 ఎంఎం హెచ్ డి పి ఈ పైపు లీకేజీ వచ్చింది కావున మహమ్మదాబాద్ మండలంలో ఉన్న 12 గ్రామాలకి నీటి సరఫరా అంతరాయం కలుగుతుంది నిరంతర వర్షం కారణంగా లీకేజ్ చేయడానికి రెండు రోజుల సమయం పడుతుంది అని మిషన్ భగీరథ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్ రెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది

## గొల్లపల్లి పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**అగ్నిధార న్యూస్ శంకరపట్నం ఆగష్టు /13** శంకరపట్నం మండలం గొల్లపల్లి లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటయిన గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే 20 లక్షల వ్యయంతో ఈ పంచాయతీ భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో నూతన గ్రామపంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. కృష్ణప్రసాద్, పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ కోరం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సిహెచ్ పద్మ, పార్టీ నాయకులు గట్టు తిరుపతి, బండారి తిరుపతి, ఎగ్గని రమేశ్, ఖాజామొహినుద్దీన్, బి.శ్రీనివాస్ రెడ్డి, గొట్టె మధు, కనకం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 72 గంటలు హై అలర్ట్

**అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు.**
**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా.**
**అత్యవసర సమయాల్లో డయాల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించండి.**



అగ్నిదారన్యూస్ గోదావరిఖని టౌన్ ఆగష్టు **13** రానున్న 72 గంటల పాటు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి. రాగల 72 గంటల్లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ తెలిపారు.వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత ప్రాణా రక్షణ ను దృష్టిలో పెట్టుకొని డ్యామ్స్ పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది అని సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు, నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్ళరాదు.చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు.ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి, నాలాలు, డ్యామ్స్, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలి.స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్ బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు.వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొనిప్రయాణించండి. .వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు.

## మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం

**మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన. రావిచేడ్ జంగయ్య తండ్రి వెంకటయ్య హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,3000, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి 4,000 ,మాజీ సర్పంచ్ శ్రీశైలం 3000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ముదిరి కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం ద్వారా అందజేయడం ఈ కార్యక్రమంలో,జంగయ్య, బిక్షపతి, నవీన్, ఇస్తారీ ,రమేష్ కృష్ణయ్య సత్తయ్య అంబటి ఈ కార్యక్రమంలో మృతిని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గంగ పుత్ర యువజన సంఘం ద్వారా ఆర్థిక సహాయం

**యువజన సంఘం సభ్యులు మాజీ సర్పంచ్ శ్రీశైలం,రమేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన రావిచేడ్ జంగయ్య తండ్రి వెంకటయ్య హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతూ తెల్లవారు జామున మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న గంగ పుత్ర యువజన సంఘం సభ్యులు మాజీ సర్పంచ్ శ్రీశైలం, రమేష్, సభ్యులతో కలసి మృతుని నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి యువజన సంఘం తరుపున 5000 వేల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, గంగ పుత్ర సంఘం అధ్యక్షులు అంబటి రమేష్, మాజీ అధ్యక్షులు అంబటి కృష్ణయ్య, మరియు లింగయ్య, గంగపుత్ర సంఘం సభ్యులు అంబటి జంగయ్య, అంబటి లక్ష్మయ్య, అంబటి నర్సింహా, కడమోని సత్తయ్య, రమేష్, రమేష్, బిక్షపతి, ఇస్తారీ, సత్తయ్య, మరియు వారి కుటుంబ సభ్యులు బాలమ్మ,రావిచేడ్ మల్లేష్, సుమన్, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత


**మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన మాడుగుల రాజేశ్వరి భర్త పవన్ కళ్యాణ్ కూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్య మంత్రి సహాయనిధి క్రింద మంజూరైన 40,000 వేల రూపాయల చెక్కునూ బాధితురాలికి అందజేసిన మార్కెట్ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి మార్కెట్ డైరెక్టర్ కృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో లక్ష్మరెడ్డి, వరి కుప్పల ఆంజనేయులు, నెంట శ్రీను, మాడుగుల వెంకటయ్య, ప్రవీణ్ నాయక్, హరిలాల్ నాయక్, తిరుపతి నాయక్, శ్రీను నాయక్ రాములు, కృష్ణయ్య, కొమ్మగోని జంగయ్య,శివ ధనుష్, అజార్,అరుణ్ మదవులు, కిరణ్, మల్లయ్య, ప్రశాంత్, బండి కృష్ణయ్య, వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని చుక్కపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఏడవేలి గ్రామనికి చెందిన గుడ్డేటి బలరాం తండ్రి జంగయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. విషయం బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మలేష్ ద్వారా తెలుసుకొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉపల వెంకటేష్ 3000 వేల రూపాయలు మరియు ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్, లింగయ్య,లక్ష్మమ్మ రవి, విష్ణు, వెంకట్, శ్రీశైలం,తదితరులు నివాళులర్పిచ్చినారు

## విద్యార్థులకు యూనిఫామ్స్, షూస్ పంపిణీ

**చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్**



**అగ్నిధారన్యూస్'( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన మునిపల్లి లోని ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల లోని 450మంది విద్యార్థుల కు బుధవారం రాయికోడ్, మునిపల్లి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి తన స్వంత ఖర్చుతో ఉచితంగా యూనిఫామ్స్,షూస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్,వీరభద్రేశ్వర ఆలయ వైస్ చైర్మన్ గువ్వ భీమన్న,రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదరినాథ్ పాటిల్,కాంగ్రెస్ పార్టీ రాయికోడ్ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు,రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షుడు ఎ. ప్రభాకర్, మునిపల్లి మండల నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నిధి అగర్వాల్‌కు ప్రభాస్ సర్‌ప్రైజ్.. అదేంటో తెలుసా?

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఆహార ప్రియుడని మనకు తెలిసిందే. అంతేకాదు.. అతిథులకు మర్యాద చేయడంలో ఇంకా ముందుంటారు. అది సెట్‌లో అయినా.. ఇంట్లో అయినా సరే కడుపునిండా భోజనం పెట్టే పంపిస్తాడు. అలా ఇప్పటికే షూటింగ్స్‌తో పాటు పలువురు సెలబ్రిటీలకు సైతం భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. తాజాగా హరిహర వీరమల్లు హీరోయిన్ నిధి ?అగర్వాల్‌కు భోజనం పంపించారు మన ప్రభాస్. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సందర్భంగా ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. అలాగే ప్రభాస్‌తో పాటు వంశీకి ధన్యవాదాలు అంటూ ట్వీట్ చేసింది. ఆంధ్ర వంటకాలతో పాటు అద్భుతమైన మీల్స్ దొరికాయని సంతోషం వ్యక్తం చేసింది. ప్రభాస్ హీరోగా వస్తోన్న రొమాంటిక్ హారర్ ఫిల్మ్ ది రాజాసాబ్‌లో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ పలుసార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవల టీజర్ రిలీజ్ చేసిన మేకర్స్.. ది రాజాసాబ్ విడుదల తేదీని ఫిక్స్ చేశారు. ఈ ఏడాది డిసెంబర్ 5 థియేటర్లలో సందడి చేయనుందని ప్రకటించారు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్‌తో పాటు రిద్ధి కుమార్, మాళవిక మోహన్ కథానాయికలుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే ఏపీకి ప్రభుత్వ కారులో నిధి అగర్వాల్ ప్రయాణించారు. ఓ ప్రైవేట్ ఈవెంట్‌కు వెళ్లిన నిధి అగర్వాల్‌కు ఏకంగా ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని బోర్డ్ ఉన్న కారులో వెళ్లారు. ఈ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలొచ్చాయి. ఆ తర్వాత ఆ కారు ఏర్పాటులో తన ప్రమేయం లేదంటూ క్లారిటీ ఇస్తూ లేఖను పోస్ట్ చేసింది. గతనెల రిలీజైన హరిహర వీరమల్లులో హీరోయిన్‌గా నిధి అగర్వాల్ కనిపించింది.




# సీక్రెట్స్ రివీల్ చేయకండి: హృతిక్, ఎన్టీఆర్ రిక్వెస్ట్

ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌లు కలిసి నటించిన వార్ 2 చిత్రం మరికొన్ని గంటల్లో(ఆగస్ట్ 14) ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆదిత్య చోప్రా నిర్మించిన ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు 'వార్ 2' మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. మరికొన్ని గంటల్లో సినిమా రిలీజ్ అవుతుండడంతో అభిమానులకు స్పాయిలర్‌ల గురించి హీరోలు రిక్వెస్ట్ చేశారు. "వార్ 2' సినిమాను ఎంతో ప్రేమతో, ఎంతో కష్టపడి తెరకెక్కించాం. ఎంతో ప్యాషన్‌తో చేసిన ఈ మూవీ ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమాటిక్ దృశ్యాన్ని ఎక్స్‌పీరియెన్స్ చేయడానికి అందరూ థియేటర్లలోనే సినిమాను చూడండి. దయచేసి సినిమాలోని సీక్రెట్లు, ట్విస్ట్‌లను రివీల్ చేయకండి. స్పాయిలర్‌లను ఆపండి. ఇది మీడియా, ప్రేక్షకులు, అభిమానులను మేం రిక్వెస్ట్ చేస్తున్నాము' అని అన్నారు. 'మీరు (అభిమానులు) 'వార్ 2'ని మొదటిసారి చూసినప్పుడు అనుభవించినంత ఆనందం, థ్రిల్, వినోదాన్ని మిగతా వారు కూడా అనుభవించాలి. స్పాయిలర్లు సీక్రెట్లు, ట్విస్టులు రివీల్ చేయడం వల్ల మిగతా వాళ్లకు ఆ అనుభూతి, అనుభవం ఉండదు. దయచేసి 'వార్ 2' కథను రహస్యంగా ఉంచండి' అని ఎన్టీఆర్ తెలిపారు.



# అమ్మాయి సినిమా చేయడం అంత ఈజీ కాదంటూ ఏడ్చేసిన హీరోయిన్

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ లేటెస్ట్ మూవీ పరదా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల డైరెక్ట్ చేసిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదల కానుంది. ఈ క్రమంలో ఇప్పటికే ప్రమోషన్స్ మొదలుపెట్టారు. మంగళవారం నాడు విజయవాడలో జరిగిన పరదా ఈవెంట్‌లో అనుపమ కన్నీళ్లు పెట్టుకుంది. ఎన్నో కష్టాలను ఎదుర్కొని పూర్తి చేసిన సినిమా పరదా. దయచేసి ఈ సినిమాకు సపోర్ట్ చేయండి అంటూ కన్నీళ్లు పెట్టుకుంది. ఎందుకిలా ఎమోషనల్ అవుతున్నారన్న ప్రశ్నకు.. ఒక సినిమా చేయడం అంత ఈజీ కాదు. అందులోనూ ఒకమ్మాయి సినిమా చేసి ముందుకు రావడం అంత సులువేమీ కాదు. మూవీ చేయడానికన్నా దాన్ని రిలీజ్ చేయడానికే ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది. నా సినిమా కాబట్టి చూడమని చెప్పడం లేదు. నేను చేసిన సినిమాల్లోనే సగం నాకు నచ్చవు. విమర్శిస్తూ ఉంటాను. కానీ, ఈ మూవీలో నేను విమర్శించడానికేం లేదు అంటూ ఏడ్చేసింది.



# నా లక్ష్యం స్టార్ అవడం కాదు.. మిరాయి హీరో తేజ సజ్జా ఇంట్రెస్టింగ్ కామెంట్స్

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించుకున్నాడు యంగ్ యాక్టర్ తేజ సజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసేందుకు మిరాయి సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో ఢిల్లీ బ్యూటీ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీని 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే ప్రమోషన్స్ షురూ అయ్యాయి. ప్రమోషన్స్‌లో భాగంగా ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నాడు తేజ సజ్జా. అయితే ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయం చెప్పి అందరినీ షాక్‌కు గురిచేశాడు. తేజ సజ్జా తన లక్ష్యం స్టార్ అవడం కాదన్నాడు. మెగాస్టార్లు దశాబ్దాలుగా తయారవుతారని తేజ సజ్జా అభిప్రాయపడ్డాడు. హనుమాన్ తర్వాత నా లక్ష్యాలు మారిపోయాయి. నేను ఓ స్టార్ అవాలనుకోవడం లేదు. నాకు ప్రత్యేకించి యువ ప్రేక్షకులపై ప్రభావం చూపించే సినిమాలు తీయాలనుంది. ఇంకో 15-20 సంవత్సరాల తర్వాత కూడా జనాలు నన్ను జాంబిరెడ్డి యాక్టర్‌గానే గుర్తుంచుకుంటారని చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మిరాయి చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని వస్తున్న వార్తలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com